వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 3, మే, 2023
16 పేజీలు

# కమ్ముకొస్తున్న కారుమబ్బులు..



2 లో..

- వానాకాలాన్ని తలపిస్తున్న వేసవి
- చేతికొచ్చిన పంట నీటిపాలవుతుంది
- గుబులు చెందుతున్న అన్నదాతలు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: ఎండాకాలంలో రైతు వ్యవసాయ పనులు పూర్తిచేసుకొని వానాకాలం వచ్చేవరకు కొంత విశ్రాంతి తీసుకోవడమే కాకుండా బంధువుల ఇళ్లలకు వెళ్లి నాలుగు రోజులు బంధుమిత్రులతో సాదకబాదకాలు చెప్పుకుంటూ తన కష్టాన్ని వెల్లబుచ్చుకుంటూన్నారు.




# అదుపుతప్పిన పోలీసు వాహనం

సెకండ్ ఎస్సై మరియు డ్రైవర్ మృతి



8 లో..

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త : విధులలో భాగంగా పక్క మండలానికి వెళ్తుండగా ఏటూరునాగారం పోలీసు వాహనం పల్టీ కొట్టడంతో సెకండ్ ఎస్సై ఇంద్రయ్య, డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందారు.







## భూ క్రమబద్ధీకరణ మే 31 వరకు దరఖాస్తులు చేసుకోవాలి



16లో..

జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

ములుగు, మే 2, ప్రభాతవార్త : జీవో నెం. 58, 59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు మే 31 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆదివారం తెలిపారు.















# కమ్ముకొస్తున్న కారుమబ్బులు..





(మొదటి పేజీ తరువాయి..)

అయితే ఈ సంవత్సరం అలాంటి పరిస్థితి రైతుకు లేదు. ఎండాకాలంలో రైతుకు చేతినిండా పనే ఉంది. విశ్రాంతి తీసుకుందామంటే తీరికలేకుండా రైతులు ఉంటున్నారు. ముఖ్యంగా మే నెల మొత్తం రైతు మళ్లీ వ్యవసాయ సీజన్ పనులు వచ్చే సమయానికి తన వ్యవసాయ భూముల్లో ఉన్న పనులను పూర్తిచేసుకునేవారు. ఇంకా తన పంట పొలాల్లో సాగుచేసుకున్న వరి కొతకొచ్చినప్పటికీ గత కొద్దిరోజుల నుండి గాలివాన భీబత్సంతో కొయకుండా అలాగే ఉంచుతున్నారు. కొంతమంది రైతులు వరి కొసినా ధన్యాన్ని గ్రామాలల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచారు. కాంటాలు పెట్టాలంటే హమాలీలు భయపడుతున్నారు. ఒక పక్క కారుమబ్బులతో వాతావరణం చల్లబడుతుంటే రైతులు చేతికొచ్చిన పంటను కొయాలంటే దిగులు చెందుతున్నారు. మే నెల వచ్చినప్పటికీ రైతుకు సంబందించిన వ్యవసాయ పనులు ఇంకా పూర్తికాకపోవడం ఈ నెల చివరి వారం, జూన్, జూలై మాసాలల్లో వానలు ప్రారంభమవుతాయి. అయినా రైతుల పనులు పూర్తిగాక చేతికొచ్చిన పంటను కొయలేక ధాన్యాన్ని అమ్ముకోలేక కొన్ని ప్రాంతాలల్లో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తిన పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ఎం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఆందోళన చెందుతున్నారు.



## పిరికిపంద చర్యలకు పాల్పడుతూ నీతులు వల్లిస్తున్న మావోయిస్టు పార్టీ

### -ఏఎస్పీ పరితోష్ పంకజ్

భద్రాచలం, ప్రభాతవార్త :

ఉనికిని చాటుకోవడానికే మావోయిస్టులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారి ఏజెన్సీ ప్రాంత అమాయకపు ఆదివాసీ ప్రజలపై మావోయిస్టులు వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలు అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలను అమలు చేయడంలో భాగంగా వరికి విద్య, వైద్యం, ఆరోగ్యం అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. డబ్బులు వసూల్లే లక్ష్యంగా మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ కింద స్థాయి కేడర్‌లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు అమాయకులైన ఆదివాసీలపై అనేక రకాలుగా వేదింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలల్లోని మైనర్ బాలబాలికలను, యువకులను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకుని వారికి చిత్రహింసలకు గురి చేస్తున్నారని తెలియజేశారు. జిల్లా ఎస్పీ డా.వినీత్ జీ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇటీవల జిల్లా పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయూత ద్వారా ఆకర్షితులై నిషేధిత మావోయిస్టు పార్టీ నుండి బయటకు రావాలనుకుంటున్న దళ సభ్యులు, నాయకులను అగ్రనాయకులు వేధిస్తున్నారని తెలియజేశారు.



## పూసిన మే పుష్పం...!

మణుగూరు, ప్రభాతవార్త, మే2ః

పినపాక ఎజేన్సీలో అరుదైన మే పుష్పాలు వికసించాయి. మణుగూరు మండల కేంద్రంలోని ఎండీ యూసఫ్ షరీఫ్ ఇంట్లో ఉన్న ఈ మే పుష్పాల మెక్కలు విరబుసినవి. సంవత్సరానికి ఒక సారి మాత్రమే పూస్తాయి. అది కూడా కేవలం మే నెల మధ్యలో మాత్రమే కనిపించే పూలు ఈ సారి ముందుగానే పూసాయి. ఇవి చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.



## 'కాపు'ను అభినందించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, మే 2 – ప్రభాతవార్త:

టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ మేడే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డు తీసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా కాపు కృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి దంపతులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీసునసలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుప తిరావు, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, జైపాల్, నరేష్, ఎంఎ రజాక్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే మోడల్ స్టేడియంగా రూపాంతరం




### ఖమ్మం జిల్లాకు ఖ్యాతిగా నిలిచిన మినీ స్టేడియం

ఖమ్మం, మే 2, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లాలోని కల్లూరులో నిర్మించిన మినీ స్టేడియం రాష్ట్రంలోనే మోడల్ స్టేడియంగా రూపుదిద్దుకుంది. క్రీడలకు అనుగుణంగా రీ డిజైన్ చేసి, తక్కువ ఖర్చుతో ఎక్కువ క్రీడలకు ప్రాంగణాలు ఏర్పాటు చేసి జాతీయ స్థాయి క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దడం జరిగింది. రూ. 3.40 కోట్లు ఖర్చుతో ఇట్టి స్టేడియాన్ని నిర్మించారు. మినీ స్టేడియంను రికార్డు సమయంలో అనగా 10 నెలల కాలంలో పనులు పూర్తి చేసి క్రీడాకరులకు అందించడం జరిగింది. బాక్సింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన తెలంగాణకు చెందిన నిఖత్ జరీన్ పేరు చిత్ర పటంతో స్టేడియాన్ని ఆకర్షణీయంగా రూపుదిద్ది, క్రీడాకారులకు ప్రేరణగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మినీ స్టేడియంలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. జిల్లాలో మొట్టమొదటి కబడ్డి ఇండోర్ మ్యాట్స్ సౌకర్యం కల్పించడం జరిగింది. జాతీయ స్థాయి (2) బ్యాడ్మింటన్ వుడెన్, సింథిటిక్ మాట్స్ సౌకర్యం కల్పించారు. జిల్లాలో మొదటి సింథటిక్ బాల్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోనే రెండవ 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు చేశారు. రాత్రిపూట ప్రాక్టీస్‌కు అనుకూలంగా లైటింగ్ సౌక ర్యం ఏర్పాటు చేశారు. ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. 4 ఇండోరన, 7 అవుట్ డోర్ క్రీడలకు అనుగుణంగా స్టేడియం నిర్మాణం జరిగింది. ఇందులో అథ్లెటిక్స్ ట్రాక్స్, బాస్కెట్ బాల్, సింథటిక్ కోర్టులు, పుట్ బాల్, క్రికెట్ టర్ఫ్ వికెట్, వాలీబాల్, ఖోఖో, ఓపెన్ జిమ్, అవుట్ డోర్‌లో బాడ్మింటన్ , కబడ్డి, టేబుల్ టెన్నిస్, చెస్ ఇండోర్ క్రీడలున్నాయి. కల్లూరు ఇండోర్ స్టేడియంలో 6 వేసవి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి బ్యాడ్మింటన్, కబడ్డి, అథ్లెటిక్స్, వాలీబాల్, చెస్, టేబుల్ టెన్నిస్, క్రీడలలో క్రీడాకారులకు శిక్షణ చర్యలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మీనీ స్టేడియాన్ని ఉపయోగించుకొని క్రీడలలో నైపుణ్యం సాధించి జాతీయ స్థాయిలలో రాణించేలా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల యవతలో ఎంతో నైపుణ్యం ఉందని అట్టి నైపుణ్యాన్ని శిక్షణతో మెరుగు పరిస్తే వెలుగులోకి వస్తుంది. క్రీడలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా,కండరాల దృఢత్వానికి ఎంతో దోహదపడతాయి. ఈ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విధులు వెచ్చిస్తూ జిల్లా కేంద్రాలలోనే కాకుండా మండల కేంద్రాలు, గ్రామాలలో తెలంగాన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతో నియోజకవర్గంలోనే మిని స్టేడియంల నిర్మాణానికి చర్యలు చేపట్టి ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా వేగంగా అడుగులు వేయడం జరుగుతుంది.

## సీఈఆర్ క్లబ్‌లో నూతన బాస్కెట్ బాల్ కోర్టు, వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

కొత్తగూడెం, మే 2 – ప్రభాతవార్త:





కొత్తగూడెం సీఈఆర్ క్లబ్‌లో నూతన బాస్కెట్ బాల్ కోర్టు, వేసవి శిక్షణా శిబిరాన్ని డైరెక్టర్ (పా) బలరాం ప్రారంభించారు. పిల్లలు విద్యార్ధనతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యంగా ఉండటానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు సింగరేణి సంస్థ సమీప ప్రాంత పిల్లల కోసం ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. మనం ఆడే క్రీడల వల్ల ఆరోగ్యం మెరుగు పడుతుందని, క్రీడలు మానసిక శారీక ఉల్లాసానికి చక్కగా ఉపకరిస్తాయని అన్నారు. అంతేకాకుండా వివిధ అడ్మిషన్ టెస్టులు, ఉద్యోగ అవకాశాలు సంబంధించి కూడా క్రీడాకారులకు రిజర్వేషన్ ఉంటుందని అన్నారు. జీఎం పర్సనల్ బసవయ్య, కుమార్‌రెడ్డి, సివిల్ ఎజీఎం సూర్యనారాయణ, డీజీఎంలు కే.శ్రీనివాసరావు, దన్నాల్ శ్రీనివాస్, డీవైఎస్ఈ సివిల్ రవి, డీవైపీఎం గట్టుస్వామి, టీబీజీకేఎస్ ప్రతినిధి జేబీ మోహన్, పాస్‌నెట్, సుందర్‌రాజ్, కేఆర్ఎల్ రెడ్డి, ఇజాజ్ షరీఫ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్నదాతలు ఆందోళనకు గురికావద్దు

**- జడ్పీటీసీ పుల్కం అనురాద నర్సయ్య**

**- గంగాధర సింగిల్ విండో చైర్మెన్ దూలం బాలాగౌడ్**

గంగాధర ప్రభాతవార్త: అకా వర్షంతో ధాన్యం తడిసిన దానిని కొనుగోలు చేయడంతో పాటు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చేస్తామని జడ్పీటీసీ పుల్కం అనురాద నర్సయ్య, గంగాధర సింగిల్ విండో చైర్మెన్ దూలం బాలాగౌడ్ అన్నారు. గంగాధర వ్యవసాయ మార్కెట్‌లోతడిసిన ధాన్యాన్ని మంగళవారం పరిశీలించారు. పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్దంగా ఉందని అన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించడానికి అధికారులు గ్రామాల్లో సర్వే చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. కేంద్రాల్లో తడిసిన రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మంత్రిగంగుల కమలాకర్ ఇప్పటికే ప్రకటించారని అన్నారు. ఈ



కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ లోకిని ఎల్లయ్య, వైస్ చైర్మెన్ సామంతుల శ్రీనివాస్, సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్, డైరెక్టర్లు దొమకొండ మల్లయ్య, నల్ల నరోత్తం రెడ్డి, పానుగంటి సత్యం, గాలిపెల్లి శ్రీనివాస్, నాయకులు పెంచాల చందు, రైతులు ఉన్నారు.

## హమాలీలకు కార్మికులు దుస్తులు పంపిణి చేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



గంగాధర ప్రభాతవార్త: కార్మిక దినోత్స వం పురస్కరించుకుని గంగాధర వ్యవసాయ మార్కెట్‌లో హమాలీలకు కూలీలకు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంగళవారం దుస్తులను పంపిణిచేశారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళనకు గురికావద్దని, ప్రభుత్వం ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని , ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్కం అనురాద నర్స య్య, మార్కెట్ కమిటి చైర్మెన్ లోకిని ఎల్లయ్య, వైస్ చైర్మెన్ సామంతుల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మెన్ దూలం బాలాగౌడ్, సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్, డైరెక్టర్లు దొమకొండమల్లయ్య, నరోత్తం రెడ్డి, పానుగంటి సత్యం, గాలిపెల్లి శ్రీనివాస్, నాయకులు పెంచాల చందు, రైతులు పాల్గోన్నారు.

## గొర్రెల పెంపకందారుల సంఘ సభ్యులకు అవగాహన సదస్సు



రామడుగు ప్రభాతవార్త: రెండవ విడత గొర్రెల పంపిణి పథకంలో బాగంగా ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం లబ్దిదారులకు అవగాహన సదస్సు మంగళవారం మండల కేంద్రంలోని కుర్మ సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్య పశు సంవర్ధకశాఖ అధికారి డా. బండారి నరేందర్ హాజరై మాట్లాడుతూ ప్రతి లబ్దిదారుడు తనవంతు వాటా ధనం రూ. 43750/- చెల్లించి సంబందిత ధ్రువపత్రాలు పశు వైద్యధికారికి అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్‌ఆదేశాల మేరకు ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారితో కూడిన టీమ్ ని నియమించడం జరిగిందని ఇందులో పశు వైద్య అధికారులు ఎవరు ఉండరని తెలిపారు. జిల్లా అధికారితో కూడి టీమ్ లబ్దిదారులను తమవెంట తీసుకుని గొర్రెలు లభించే ప్రాంతాలకు తీసుకెళ్లి లబ్దిదారులకు నచ్చిన గొర్రెలు ఇప్పించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల, జగన్‌మోహన్ గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు పూరెల్లగోపాల్‌గౌడ్, రామడుగు పశు వైద్యధికారి అనిల్‌కుమార్, వేదిర వైద్యాధికారి మనోహర్ కురుమ సంఘం అద్యక్షులు కడారి రాయుడు, మాజీ అద్యక్షులు కడారి వీరయ్య, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌కు నివాళులు



రామడుగు ప్రభాతవార్త: మల్యాల పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ రోడ్డుప్రమాదంలో గాయపడి మృతి చెందిన వేదశ్రీ కానిస్టేబుల్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్థానిక పోలీసులు నివాళులుఅర్పించారు. వేధశ్రీ గతంలో రామడుగు పోలీస్‌స్టేషన్‌లో రెండు సంవత్స రాలు పనిచేసిన సమయంలో ప్రజలకు ఎళ్లవేళాల అందుబాటులో ఉండి సేవలందించటం జరిగిందని తోటి సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అంజయ్య పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## మహిళకు ఆపద్బాంధవులు పౌండేషన్ చేయూత



రామడుగు ప్రభాతవార్త: మండలంలోని వన్నారం గ్రామానికి చెందిన పల్లె రమ్య జీవనోపాధి కోసం ఆపద్బాంధవులు పౌండేషన్ మూడవ వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని రమ్యకి కుట్టుమిషన్ నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రమ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలిసిన వెంటనే తమ ఫౌండేషన్ సభ్యులతో చర్చించి వారికి సహాకారం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఫౌండేషన్ సభ్యులు దత్తు హాజరై నిరుపేద కుటుంబానికి చెందిన రమ్యకి సహాయం చాలా సంతోషంగా ఉందని ఇప్పటి వరకు ఫౌండేషన్ ద్వారా 4000 కుటుంబాలు లబ్ది పొందాయని రాబోయే రోజుల్లో ఫౌండేషన్ తరుఫున ఇంకా చాలా మందికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూగూరు వంశీకృష్ణ, సర్పంచ్ జాడి లక్ష్మి రాజమల్లు, ఎంపిటిసి జవ్వాజి హరీష్, ఉపసర్పంచ్ ఖచ్చు లింగయ్య, తౌటు మురళి, సింగిల్ విండో వైస్ చైర్మెన్ రాజు, సుదగోని శంకరయ్య, రుద్రవేణి జితేందర్, కారోబార్ గుంట అజయ్, పెంటి రాజమౌళి, చిట్యాకి శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

## వెదిరలో ఎల్లమ్మ పట్నాల వేడుకలు



రామడుగు ప్రభాతవార్త: మండలంలోని వెదిర గ్రామంలో గౌడ కులస్తుల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ పట్నాల కార్యక్రమంలో భాగంగా బుధవారం సంఘం సభ్యులు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి జోగు ఎత్తారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## నేరాలు-దారుణాలు

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ మేరకు గంగాధర మండలంలోని బూర్గుపల్లిలో గల ఎమ్మెల్యే నివాసం లో 12 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సిఎంఆర్‌ఎప్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్‌ఎప్ చెక్లుతో నిరుపేదలకు లబ్దిచేకురుతుందనిఅన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కర్ర సందీప్ తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేదలకు అండగా ఎల్‌ఒసి

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



చొప్పదండి ప్రభాతవార్త: నిరుపేదలకు ఎల్‌ఒసి అండగా నిలుస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి మండల కేంద్రానికి చెందిన సిహెచ్ అంజలి బేబి అనారోగ్యంతో బాదపడుతుండగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను ఆశ్రయించారు. ఆయన వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నీకు బాసటగా నేనున్నాననిభరోసా కల్పించి వైద్య ఖర్చుల కోసం రెండు లక్షల యాబైవేల రూపాయల ఎల్‌ఓసినిఅందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిల్ ఫోరం అద్యక్షులు మాడూరి శ్రీనివాస్, పట్టణశాఖ బిఆర్‌ఎస్‌అద్యక్షులు తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీలోపలువురి చేరిక

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర మనుమయ సంఘం సభ్యులు పలువురు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే నివాసంలో శాసన సభ్యులు సుంకె రవిశంకర్ వారికి ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గౌరవ అద్యక్షులు సత్యనారాయణ, అద్యక్షులు వెంకటస్వామి, ఉపాధ్యాక్షులు మంతెన లక్ష్మణ్‌చారి, ప్రధాన కార్యదర్శి ఉదారం వేణు, కార్యదర్శి ఉదారం సుధాకర్, కోశాధికారి మంతెన వేణు, సభ్యులు ఉదారం నాగభూషణం, చంద్రమౌళి, పుసాల దక్షిణమూర్తి, పోచారం రాజయ్య, బుధవారం కనకచారి, తిరుపతిచారి, శ్రీనివాస్, నాంపెల్లి అంజమ్మ, వెంకటచారి, పుసాల శంకరయ్య, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, గుమ్లాపూర్ సర్పంచ్ అప్పిడిసౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, గ్రామశాఖ అద్యక్షులు వెల్మ రఘుపతిరెడ్డి, బిఆర్‌ఎస్ ఎస్సీ సెల్ అద్యక్షులు ముద్దం కుమార్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్‌బీసవేణి రాజశేఖర్ గౌడ్, మదిర రాజమౌళి, కనకం శ్రీనివాస్, గుమ్ముల సత్యం, కాసవేని శంకర్, తదితరులు పాల్గోన్నారు.




## ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ సంఘం

కాటారం, మే 2, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు రూ.10లక్షల నిధులను మంజూరు చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అంబేద్కర్ యువజన సంఘం కాటారం మండల కన్వీనర్ ఇసునం మహేందర్, జిల్లా నాయకులు మంత్రి మధు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంగళవారం ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో కూడా అంబేద్కర్ భవనం కోసం రూ.20లక్షలు మంజూరు అయిన కానీ భవన నిర్మాణానికి కావలసిన స్థలం విషయంలో జాప్యం జరుగడం వల్ల మంజూరైనటువంటి నిధులు లాప్స్ కావడం జరిగిందని తెలిపారు. ఈసారి కూడా అలా జరుగకుండా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చొరవ తీసుకొని భవనం పూర్తయ్యే వరకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వారితో పాటు జిల్లా నాయకులు మెట్టు పురుషోత్తం, పొట్ట పోచయ్య, ఆత్మూరి బాలరాజు తదితరులు ఉన్నట్లు తెలిపారు.

## నేడు వయోవృద్ధుల సంక్షేమంపై అవగాహన

మహాముత్తారం, మే 2, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నేడు తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిపి రత్నం సుబద్ర అధ్యక్షతన ఉదయం 11గంటలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని యంపిడిఓ పెద్ది ఆంజనేయులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేకాధికారి, జడ్పీటీసీ, ఎంపిపి, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, తహశీల్దార్, ఎస్ఐ, యంపిఓ, ఏపిఓ, ఐసిడిఎస్ అధికారులు, ఏపిఎం తదితరులు సకాలంలో హాజరై అవగాహన సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనకు ఆర్థిక సహాయాన్ని అందించండి

**-ఏఎమ్మార్‌కు తాడిచర్ల గ్రామస్థుల వినతి**

మల్హర్‌రావు, మే 2, ప్రభాతవార్త

ఈనెల 18నుండి 20వరకు మండలకేంద్రమైన తాడిచర్లలో బొడ్రాయి(గ్రామ దేవతల ప్రతిష్టాపన మహోత్సవం)కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి ఆర్థికంగా చేయూతనివ్వాలని గ్రామస్థులు మంగళవారం ఏఎమ్మార్ ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..కంపనీ సిఎండి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చేయూతనిచ్చేందుకు తమవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు గ్రామస్థులు ఏఎమ్మార్ కంపనీ యజమాన్యానికి, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథ రాజ్‌కు, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను హింసిస్తే కఠిన చర్యలు

**-కన్నవారిని కంటికి రెప్పలా చూసుకోవాలి**

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**-వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన సదస్సు**



కాటారం, మే 2, ప్రభాతవార్త

తల్లిదండ్రులను హింసిస్తే కఠిన చర్యలు తప్పవని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007పై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎంపిపి సమ్మయ్య అధ్యక్షతన మండలంలోని ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఏర్పాటు చేసిన మండల స్థాయి అవగాహన కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి సంజీవ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..జన్మనిచ్చి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధుల పేరుతో వదిలించుకోవలనుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్ని జన్మలెత్తిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని అలాంటి తల్లిదండ్రులను శారీరక, మానసిక క్షోభకు గురి చేయడం సభ్యసమాజం తలతించుకోవడమేనని అన్నారు. తల్లిదండ్రులను, వృద్ధులను హింసిస్తే చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేయాలని ఎస్ఐ శ్రీనివాస్‌ను కోరారు. ఆస్తులను లాక్కొని తల్లిదండ్రుల బాగోగులు చూడని కొడుకులు, కూతుళ్ల పేరుపై ఉన్న ఆస్తులను తిరిగి వారి తల్లిదండ్రుల పేరుపై నమోదు చేయాలని తహశీల్దార్‌ను కోరారు. మార్పు అనేది ముందుగా మన ఇంటి నుండి ప్రారంభం కావాలని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. వృద్ధుల సంక్షేమాన్ని మరచి, వారి ఆస్తులు కాజేసే వారికి ఎలాంటి చర్యలు ఉంటాయి, వృద్ధుల సంక్షేమం కొరకు చట్టం ఏం చెప్తుంది అనే విషయాలను సఖి కేర్ వర్కర్ సరిత తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సంజీవ రావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తహశీల్దార్ లక్కాకుల జివాకర్ రెడ్డి, సిడిపిఓ ఆర్.రాధిక, ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్, డీసీపీఓ వెంకటస్వామి, సూపర్‌వైజర్‌లు అరుణ, వీణ, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## 20లోగా పనులను పూర్తి చేయాలి

**-ఆదేశించిన అదనపు కలెక్టర్ దివాకర**

మహాముత్తారం, మే 2, ప్రభాతవార్త



ఈనెల 20లోగా మన ఊరు మన బడి పనులను పూర్తి చేయాలని యస్‌యంసీ ఛైర్మన్‌లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని మాదారం, యామన్‌పల్లి, నల్లగుంట మీనాజీపేట గ్రామాల్లో మంజూరు చేయబడిన పనులను పరిశీలించారు. వారివెంట ఎంపిపి రత్నం సుబద్ర, జడ్పీటీసీ శారద, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్, యంపిఓ శ్రీనివాస్ రావు, పిఆర్ డిఈ శేషగిరి రావు, ఏఈఈ సురేష్, సర్పంచ్‌లు అజీమా బేగం, బక్కయ్య, రాజయ్య, యస్‌యంసీ ఛైర్మన్‌లు ఉన్నారు.

## జేపిఎస్‌ల సమ్మెకు ప్రజాప్రతినిధుల మద్ధతు

మహాముత్తారం, మే 2, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు మండలంలోని ప్రజాప్రతినిధులు మంగళవారం మద్ధతు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఓపిఎస్, జేపిఎస్‌లందరినీ రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. మద్ధతు తెలిపిన వారిలో ఎంపిపి రత్నం సుబద్ర, జడ్పీటీసీ శారద, వైస్ ఎంపిపి ఉమా-దేవేందర్ రెడ్డి, బోర్లగూడెం ఎంపిటీసీ వసంత-రూపానాయక్ తదితరులు ఉన్నారు.



# జేపిఎస్‌లను రెగ్యులరైజ్ చేయకుండా కాలయాపన సరైంది కాదు

**-డిమాండ్‌లను పరిష్కరించి చిత్తశుద్ధి చాటుకోవాలి**

**-జేపిఎస్‌ల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్ధతు..**

కాటారం, మే 2, ప్రభాతవార్త



జేపిఎస్‌లరు రెగ్యులరైజ్ చేయకుండా కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని, వెంటనే పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జేపిఎస్‌లు చేస్తున్నటువంటి నిరవధిక సమ్మె మంగళవారంకు ఐదవ రోజుకు చేరుకుంది. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జేపిఎస్‌లు కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్ధతు ప్రకటించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్యలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పంచాయతీ కార్యదర్శులను గత నాలుగు సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేయించుకొని రెగ్యులరైజేషన్ చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. వెంటనే పంచాయతీ కార్యదర్శుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తీసుకున్న ఏనిర్ణయానికైనా కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో మద్ధతు తెలుపుతు వారికి అండగా ఉంటుందని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆంగోతు సుగుణ, బొడ్డు మల్లయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, కొత్తపల్లి సర్పంచ్ రఘురాం నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఆదివారంపేట మాజీ సర్పంచ్ చీర్ల తిరుపతి రెడ్డి, నాయకులు చీమల రాజు, చీర్ల తిరుపతి రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, కర్ర ఉమాశంకర్, ఒనిసింగ్, జాగరి రాజబాపు, మేడిపల్లి కిరణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల జీవనంలో పరివర్తన ఇంజనీరింగ్

**-కవి, గాయకుడు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్**



ఎడ్యుకేషన్ కేయూ, మే2 ప్రభాతవార్త : ప్రజల జీవనంలో పరివర్తన ఇంజనీరింగ్ వల్లనే అని కవి, గాయకుడు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. చదువు సామాజిక బాధ్యత అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వార్షిక -స్పోర్ట్స్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. చదువు వల్లనే సాధికారత సాధ్యం అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం వారిపుస్తకాలకే పరిమితం కావద్దన్నారు. ఇతర కళలపై కూడా అవగాహన, మక్కువ పెంచుకోవాలన్నారు. సమాజం గురించి కూడా ఆలోచించాలని, సామాజిక మాధ్యమాలలో వచ్చిన ప్రతీ విషయం నమ్మశక్యమైంది కాదన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కవి, గాయకుడు రచయిత శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రజల జీవనంలో పరివర్తన ఇంజనీరింగ్ వల్లనే అన్నారు. విద్యార్థులు, యువతపై సమాజం ఎన్నో ఆశలు పెట్టుకుందని, విశ్వవిద్యాలయం అంటే ప్రేరణ అన్నారు. కాకతీయ, ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల పోరాటాల వల్లనే తెలంగాణ అన్నారు. గొప్ప ఇంజనీరింగ్ అలీ నవాబ్ జంగ్ బహదూర్ అన్నారు. నేటి విద్యార్థులు, యువతకు ధనార్జనే పరమార్థం కావద్దని, మార్పుకోసం తప్ప మార్కుల కోసం చదువు కాదన్నారు. అవినీతి నీదగ్గరకు రానివ్వద్దని, చదువులో మానవీయ కోణం ఉండాలన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తన పాటలతో మాటలతో సభలో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో డాక్టర్ వి.మహేందర్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు పెన్షన్, రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి

**- బీజేపీ ఓబీసీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్ కేవీ రంగా కిరణ్**



సుజాత నగర్, మే 2 -ప్రభాతవార్త: అర్హులైన నిరుపేదలందరికీ పెన్షన్లను, నూతన రేషన్ కార్డులను డబుల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ మీడియా కో ఆర్డినేటర్ కేవీ రంగాకిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుజాతనగర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్



నేతృత్వంలో మండలంలో అర్హులైన నిరుపేదలకు పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు , స్థానిక సమస్యలపై సుజాతనగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ యాకూబ్, తహసీల్దార్ సునీల్‌రెడ్డిలను కలిసి వినతి పత్రం అందించారు. ఉపాధి హామీ పథకం నిధులను వెంటనే మంజూరు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేంద్రబాబు, రాయుడు నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చితలచెరువు శ్రీనివాసరావు, జల్లారం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం

**- ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా**



చుంచుపల్లి, మే 2 -ప్రభాతవార్త: రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని పెనగడప పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, ఎంఆర్వో వనమా కృష్ణప్రసాద్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, మండె వీరహనమంతరావు, జక్కుల సుందర్, కరుణాకర్, కళావతి, నరసమ్మ, రాందాస్, రవి, శేషాద్రి వినోద్, బీఆర్ఎస్ నాయకులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.




# నైపుణ్యాల అభివృద్ధి ఉద్యోగ కల్పనే లక్ష్యం కావాలి

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

ఎడ్యుకేషన్ కేయూ, మే2 ప్రభాతవార్త :



నైపుణ్యాల అభివృద్ధి ఉద్యోగ కల్పనే లక్ష్యం కావాలని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాల్‌లు సెక్రటరీలు, కరస్పాండెంట్‌లతో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రభుత్వ, ప్రైవేట్ అను బేధాభావం లేకుండా ప్రతీ కాలేజీ న్యాక్ గుర్తింపుకు పోవాలని అన్నారు. ఈ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థుల సంఖ్యనుబట్టి కళాశాల అనుబంధ గుర్తింపు ఉంటుందని వెల్లడించారు. ఎంపికచేసిన ప్రభుత్వ కళాశాలలను రీసెర్చ్ సెంటర్‌లుగా అర్హత అధ్యాపకులకు పీహెచ్‌డీ గైడ్‌గా కూడా గుర్తించినట్లు తెలిపారు. ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు నోటీసు బోర్డులో అన్నివివరాలు పెట్టాలని, వన్‌టైం పర్మీషన్‌ను విద్యార్థులకు తెలియచేయాలని అన్నారు. కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య వి.రామచంద్రం, అకాడమిక్ ఆడిట్ డీన్ ఆచార్య జి.షమితా మాట్లాడారు. కార్యక్రమంలో పింగళి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, ఆచార్య ముస్తాఫా, జ్యోతి, జె.మధుకర్, రాధిక, ఎ.నరేందర్, వాసుదేవరెడ్డి, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలాశంకర్, హబీబ్, శ్రీలత, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సెట్ క్వాలిఫై అయిన గడార సింతియా

ఎడ్యుకేషన్ కేయూ, మే2 ప్రభాతవార్త :



యూనివర్శిటీ మహిళా కళాశాల సుబేదారిలో ఆంగ్ల విభాగంలో నాల్గవ సెమిస్టర్ చదువుతున్న గడార సింతియా 2022డిసెంబరులో జరిగిన స్టేట్ ఎలిజిబిలిటి టెస్ట్ ఇంగ్లీష్ లిటరేచర్‌లో ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్.సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సింతియాను కళాశాల ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

# దూరవిద్య పూర్వవిద్యార్థులు తమ పేర్లు నమోదుచేసుకోవాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే2 ప్రభాతవార్త : కేయూ నుంచి దూరవిద్య పూర్తిచేసిన విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కేయూ దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య టి.శ్రీనివాసరావు అన్నారు. గత మూడు దశాబ్ధాలుగా ఉత్తరతెలంగాణ ప్రాంతంతోపాటు పూర్వపు ఆంధ్రప్రదేశ్, దేశవ్యాప్తంగా అంతర్జాతీయంగా కొని ఎంపికచేసిన కేంద్రాల నుంచి లక్షలమంది విద్యార్థులు తమ ఉన్నత విద్యను పూర్తిచేశారు. వీరిలో ముఖ్యంగా ఆర్థికస్థోమత లేక ఉన్నత విద్య చదువును మధ్యలో ఆపినవాళ్లు, మహిళలు, వివాహిత మహిళలు, ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగం చేస్తు చదువుపై ఆసక్తి ఉన్న వారు వీరిలో గృహిణిలు, ప్రభుత్వ ఉన్నత ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు ఉన్నారని, వీరందరిని ఒకతాటిపై తీసుకుని రావాలనే ఉద్దేశంతో కేయూ దూరవిద్య కేంద్రం పూర్వ విద్యార్థుల వేదికను ఏర్పాటు చేసిందని, ప్రతీ ఒక్క పూర్వ విద్యార్థి తమపేర్లను దూర విద్య కేంద్ర వెబ్‌సైట్ ద్వారా లాగిన్ అయి తమ డిగ్రీ, పేరు, డిగ్రిపొందిన సంవత్సరం, ఈమెయిల్, ఫోన్‌నంబర్‌తో నమోదు చేసుకోవాలని ఆచార్య టి.శ్రీనివాసరావు తెలిపారు. జూన్ నెలల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కూడా ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు.

# నాటు సారాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

## - ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
నాటు సారాయిని విక్రయిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్ తెలిపారు. జమ్మికుంట ఎక్సైజ్ పోలీసులు రోజువారి విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కోరపల్లి రోడ్డులో గల తాళ్ళపల్లి భాగ్యలక్ష్మి నాటు సారా విక్రయిస్తుండగా జమ్మికుంట ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలలోకి వెళితే.... మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ ఆఫీస్ ఏరియాలో నివాసముంటున్న తాళ్ళపల్లి భాగ్యలక్ష్మి శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామం నుండి గత కొంత కాలంగా నాటుసారా తయిని తీసుకుని వచ్చి మున్సిపల్ పరిధిలో విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందని, దీనిపై నిఘా వేసి తనిఖీలు నిర్వహిస్తుండగా మంగళవారం రోజు భాగ్యలక్ష్మి నివాసంలో రెండు లీటర్ల నాటు సారాయిని విక్రయించడం చట్టరీత్యా నేరమని ఎవరైనా ఇక మీదట నాటుసారాయిని తయారు చేసిన రవాణా చేసిన, విక్రయించిన కఠిన చర్యలు చేపడతామని వారిపై పిడి యాక్ట్ చట్టం కింద కేసు నమోదు చేసి లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తామని వారు అన్నారు. ఈ తనిఖీలో ఎక్సైజ్ ఎస్ఐ కబీర్ దాస్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, మహిళ కానిస్టేబుల్స్ మౌనిక, శైలజ, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి అగ్గిపెట్టెలో బంగారు చీరను బహూకరించిన నల్ల విజయ్



**వేములవాడ, ప్రభాతవార్త :**
సిరిసిల్లకు చెందిన విజయ్ అనే ఓ భక్తుడు వేములవాడ శ్రీరాజరాజేశ్వరీదేవి అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టేలా రెండు గ్రాముల బరువు ఉండేలా బంగారంతో చీరను నేశారు. మంగళశారం అమ్మవారిని దర్శించుకొని చీరను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రతాప నవీన్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రగిరి శరత్ ఉన్నారు.

## రాజన్నను దర్శించుకున్న వేములవాడ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ హేమలత




**వేములవాడ, ప్రభాతవార్త :**
ఏములవాడ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నూతనంగా బదిలీపై వచ్చిన ఎం.హేమలత మంగళవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. స్థానిక మెజిస్ట్రేట్ ప్రతీక్ సిహాగ్ హైదరాబాద్ కూకట్‌పల్లి కోర్టుకు బదిలీ కాగా వారి స్థానంలో ఫుల్ అడిషన్ జూనియర్ సివిల్ జడ్జి అండ్ మెజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.హేమలత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జికి ఆలయ అర్చకులు నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఆలయ పిఆర్‌వో ఉపాధ్యాయుల చంద్రశేఖర్ శేషవస్త్రంతో సత్కరించి లడ్డూ ప్రసాదం అందించారు.

## మెడ్రన్ దోబీగాట్లు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యేను సత్కరించిన రజక సంఘం నేతలు



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడలో ఒక కోటి 35 లక్షలతో నిర్మాణం కానున్న మోడ్రన్ దోబీఘాట్లు మంజూరీకి కృషిచేసిన వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును స్థానిక రజక సంఘం నేతలు మంగళవారం ఘనంగా సత్కరించారు. సిరిసిల్లలో మోడ్రన్ దోబీఘాట్ల అవగాహన కొరకు ప్రారంభమైన కార్యక్రమానికి రజక సంఘం సోదరులు వెళ్లి యంత్రాల పనితీరును పరిశీలించి మెళకువలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, నాయకులు రామతీర్ధపు రాజు, రజక సంఘం అధ్యక్షులు చింతలతాడెం దేవయ్య, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డంపుయార్డును తరలించి ప్రజల ప్రాణాలు కాపాడండి

**మంథని - ప్రభాతవార్త**
మంథని మున్సిపల్ పరిధిలోని డంప్‌యార్డు జనావాసాల మద్యలో ఉండటంతో దాని నుండి వెలువడే దుర్వాసతో ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయని ప్రజల ఆరోగ్యం నేపథ ంలో తక్షణమే డంపుయార్డును మరోచోటికి తరలించాలని కోరుతూ మంగళవారం ఆర్డీవో వీరబ్రహ్మాచారికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని మున్సిపల్ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డు మాతాశిశు ఆసుపత్రి ముందు ఉండటంతో పాటు దీనికి దగ్గరలో రెండు పాఠశాలలు ఉండటం మూలంగా విద్యార్థులు, ఆసుపత్రిలోని పేషెంట్లు దుర్వాసనతో ఇబ్బందుల పాలవుతన్నారని వారు పేర్కొన్నారు. ప్రతిరోజు చెత్తకాల్చుటంతో ఏర్పడే పొగమూలంగా ప్రదాన రహాదారిపైన ఉండటంతో దారి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. అదేవిదంగా బొక్కలవాగు పక్కన డంపింగ్ యార్డు ఉండటం మూలంగా నీరుకూడ కలుషితమైపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంథని సత్యం, గోటికార్ కిషన్, భండారి ప్రసాద్, నూకల బానయ్య, జంజర్ల శేఖర్, తోకల మల్లేశ్, ఆర్ల నాగరాజు, ఎరుకల ప్రవీణ , మంథని రాకేశ్, దొరగోర్ల శ్రీనివాస్,కాసిపేట బాపు, కన్నబోయిన ఓదెలు, ఉరగోండ గణేష్ ముజిబ్, పెరుగు తేజ, గువ్వల ప్రశాంత్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు వడ్నాల వంశీ క్రిష్ణ యాదవ్



**నర్సంపేట ప్రభాతవార్త మే 02:**
ఇటీవల తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను హైదరాబాదులోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా నర్సంపేట నియోజకవర్గ యాదవ్ సంఘం నాయకులు వడ్నాల వంశీ క్రీష్ణ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలయ జేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పార్టీని నమ్ముకుని చేసిన సేవలకు కెసిఆర్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు సముచిత గౌరవం కల్పించారాని అన్నారు. బిఆరెస్‌లో ప్రతి ఒక్కరికి కొంచం ఆలష్యం అయినా అవకాశలు వస్తాయని సమయం సందర్భం కోసం చూడాలని గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను చూస్తే అర్ధం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 12 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలంలోని పలువురు బాధితులకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ మేరకు వివిధ గ్రామాలకు చెందిన 12 మందికి మూడు లక్షల విలువైన సీఎంఆర్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి, కొండగట్టు మాజీ డైరెక్టర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరణ చేయాలి




**పెగడపల్లి , ప్రభాతవార్త:**
జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్ చేయాలని సమ్మెలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీసీ మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి వంశీ, కార్యదర్శులు ప్రేమలత, శంకర్, లావణ్య, పీటర్, పద్మ, మంజుల, హేమంత్, నిఖీల్ రెడ్డి, శ్రీకాంత్, రజని, ప్రవీన్, మధు, కారాబార్‌లు తదితరులు ఉన్నారు.

# రాజు మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**-రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రాజు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి**

**-తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్**



ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త : ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని జీడివాగులో లెవెన్ వంతెన వద్ద మంగళవారం డివైండర్‌ను ఢీ కొట్టి పల్టీ కొట్టడంతో ప్రమాదవశాత్తు ఏటూరునాగారం రెండవ ఎస్సై ఇంద్రయ్యతో పాటు ప్రభుత్వ పోలీసు వాహనం నడుపుతున్న తాడ్వాయి మండల కాటాపురం గ్రామానికి చెందిన యువకుడు చెట్టుపల్లి రాజుకు మృతికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్లా ప్రభాకర్ డిమాండ్ చేశారు. రాజు కుటుంబంలో ఒకరికి ప్రత్యేక ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లల విద్య, వైద్యం ఖర్చులు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ .. పనినిమిత్తం పోలీసు స్టేషన్‌కు వెళ్ళిన రాజును డ్రైవింగ్ వస్తుందని తెలుసుకున్న రెండవ ఎస్సై ఇంద్రయ్య తమ ప్రభుత్వ పోలీసు వాహనంలో విధి నిర్వహణలో భాగంగా మంగపేటకు వెళ్ళి వద్దామని రాజును వెంటపెట్టుకుని తీసుకెళ్లడం జరిగిందని, వాహనం నడుపుతున్న క్రమంలో వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు పల్టీ కొట్టడంతో వాహనంలో రాజు ఇక్కడిక్కడే మృతిచెందడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ, రాష్ట్ర మహిళా కార్యదర్శి వేల్పుల సమ్మక్క, రాష్ట్ర నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు కర్రీ శ్యాంబాబులు డిమాండ్ చేశారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



గోవిందరావుపేట, ప్రభాతవార్త జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు క్రమబద్ధీకరణ కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు జరుపుతున్న సమ్మె శిభిరానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు భూక్యా మోహన్‌రాథోడ్ మాట్లాడుతూ .. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్‌లు న్యాయ మైనవని, ప్రభుత్వం వీరి న్యాయమైన డిమాండ్‌లను త్వరలో తీర్చాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. మహిళా కార్యదర్శులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా ప్రసూతి సెలవులు సహా అన్ని ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌లు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నగరంలో జరిగే హనుమాన్ సంకీర్తన విజయవంతం చేయాలి

**ఆలయ కమిటీ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్**



నర్సంపేట ప్రభాతవార్త మే 02: డివిజన్ పరిధిలోని శివాంజనేయ ఆలయంలో ఈ నెల 5న జరిగే నగర సంకీర్తన శోభాయాత్ర మహా అన్నదానం సంబంధించిన కరపత్రాన్ని దేవాలయ కమిటీ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి, నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్ హనుమాన్ భక్తులు సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5వ తారీకు శుక్రవారం నాడు జరిగే నగర సంకీర్తన శోభయాత్ర కు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో శివాంజనేయ ఆలయం కమిటీ వారి సౌజన్యంతో నిర్వహించ బడునని తెలిపారు. ఇదే రోజు జరిగే మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సేవలు చేయాలని పిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర జగన్మోహన్ రెడ్డి, కోదాటి వీరస్వామి, రామారావు, గొనె యువరాజు, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, స్వామి గిరిధర్. హనుమాన్ గురు స్వామి కానుగంటి రాజన్న స్వామి, సత్తు అశోక్‌స్వామి, స్వాములు గుర్రం వెంకన్న, తక్కలపల్లి సంపత్ రావు స్వామి, ఒడపల్లి గోవర్ధన్, అడప వేణు, సల్లూరి యాకేష్, బుర్ర అనిల్ గౌడ్ హనుమాన్ భక్త మండలి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా నిలస్తున్న ప్రభుత్వం




మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన జమున అనే మహిళ అనారోగ్యంతో బాధపడగా, వైద్యానికి డబ్బులు లేక లేకపోవడంతో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ను ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే రవి శంకర్ ఆమెకు వైద్య ఖర్చు నిమిత్తం ప్రభుత్వం నుండి ఒక లక్ష విలువ చేసే ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు మహిళ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రవి శంకర్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, తక్కలపల్లి సర్పంచ్ గొడుగు కుమారస్వామి, కొండగట్టు మాజీ డైరెక్టర్ కొంక నర్సయ్య లు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కోలాటం బృందాలకు చీరల పంపిణీ



వెంకటాపూర్ (రామప్ప), ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవీపల్లి గ్రామంలో మంగళవారం కోలాటం బృందాలకు నాంచారమ్మ జాతర కమిటీ ఆద్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. మండలంలోని రామాంజాపురం గ్రామంలో మే 5న జరిగే ఎరుకుల నాంచారమ్మ జాతరకు తరలివచ్చే కోలాటం బృందాలకు ఆలయ కమిటీ చైర్మన్ రాజు ఆదేశాల మేరకు లక్ష్మీదేవీపేట గ్రామంలో తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా ధ్యక్షుడు కేతిరి భిక్షపతి, ప్రధాన ఆకర్యదర్శి పల్లకొండ భాస్కర్, కోశాధికారి పాలకుర్తి సురేష్, గౌరవ అధ్యక్షుడు కేతిరి సారయ్యల చేతులమీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా నాంచారమ్మ వేషధారణతో కనిపించే యువతులు కేతిరి ఇందూజ, పాలకుర్తి వైష్ణవిలకు లోకిని రోజు పంపించిన బట్టలను అందించారు. ఈ కార్యక్రమంలో నాంచారమ్మ భక్తులు కేతిరి రాధిక, పాలకుర్తి జ్యోతి, కేతిరి రాజమ్మ, కేతిరి పోచమ్మ, కోలాటం బృంద సభ్యులు జాడి సమ్మక్క, బీరెల్లి సారమ్మ, జేరిపోతుల విజయ, అంబాల రాద, కంతి లక్ష్మీ, తదితరులు ఉన్నారు.

## నాంచారమ్మ జాతర వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించిన ఎస్సై

వెంకటాపూర్ (రామప్ప), ప్రభాతవార్త :



ఈ నెల 5న వెంకటాపూర్ మండలంలోని రామాంజాపురంలో జరిగే ఎరుకుల నాంచారమ్మ జాతర వాల్ పోస్టర్‌ను మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై ఎస్కే తాజుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .. నాంచారమ్మ జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎరుకుల సంఘం ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేతిరి భిక్షపతి, పల్లకొండ భాస్కర్, కోశాధికారి పాలకుర్తి సురేష్‌లు ఆహ్వాన, పత్రికను అందజేశారు.

## ఆకాల వర్షాలతో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలి

పెగడపల్లి, ప్రభాతవార్త : ఆకాల వర్షాలతో పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఎల్లాపూర్, రాజారాంపల్లి గ్రామంలో వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకాల వర్షంతో ధాన్యం తడిసిపోయి రైతులు దయనీయ స్థితిలో ఉన్నారని, తేమ శాతం విసయంలో రైతులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కోనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, నాయకులు రాచకొండ రాజశేఖర్, రంగు మహేంధర్, శేఖర్, స్వామి, ఆరెల్లి లచ్చయ్య, అంజయ్య, కోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బలవర్ధక బియ్యం పంపిణీకి సిద్ధం



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లాలో బలవర్ధక బియ్యం పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, ఈసందర్భంగా ఫోర్టిఫైడ్ రైస్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆవిష్కరించారు. మంగళవారం ఆయన చాంబర్‌లో బలవర్ధక బియ్యం పంపిణీ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పోషకాహారంలో లోపాల నివారణకు బలవర్ధక బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోషకాహారం లోపంతో బాధపడుతున్న వారిలో అధికంగా గర్భిణీలు, చిన్నారులు ఉండడంతో వారికి పోషణ ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాలో ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎఫ్ఆర్కే తోకూడిన సన్నబియ్యాన్ని మధ్యాహ్న భోజనంను వడ్డిస్తున్నామని, సాధారణంగా బియ్యాన్ని పాలీష్ చేసే సమయంలో అందులో ఉండే కణజ పోషకాలు వెళ్లిపోతుంటాయని వాటిని నివారించేందుకు బదులుగా విటమిన్లు, ఖనిజాలు పోషకాలతో కూడిన ఎఫ్ఆర్కే బియ్యాన్ని అందచేయడం జరుగుతుందన్నారు. ఫోర్టిపై బియ్యం ఎఫ్ఆర్కె అంటే పోషకాలతో కూడిన బలవర్ధకమైన బియ్యం దీనిని విటమిన్, ఖనిజాల మిశ్రమంతో తయారు చేస్తారన్నారు. ఈ బియ్యంలో మూడు అత్యంత విలువైన సూక్ష్మ పోషకాలైన ఐరన్, ఫోలిక్‌యాసిడ్ విటమిన్లు బి12 నిర్ధారిత మోతాదుల్లో కలపబడి ఉంటాయని, వీటిని మామూలుగా బియ్యం లాగే కడుక్కోవాలని, పోషక మిళిత బియ్యంతో కూడిన ఆహారం వల్ల పిల్లల్లో ఏకాగ్రత సామర్థ్యాలు రోగనిధక శకినత పెరుగుతుందన్నారు. జిల్లాలో ఈనెల 4వ తేదీనుంచి 335రేషన్ దుకాణాల ఆ్వరా ఒకలక్షా 61,239రేషన్‌కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీసీఎస్‌వో ఎం.రోజారాణి, మైనార్టీ సంక్షేమ అధికారి ఇస్మాయిల్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ డాక్టర్ వెంకన్న, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కొర్నెలియస్, జిల్లా వెల్ఫేర్ అధికారిని జయంతి, డీటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీజేవైఎం మండల కార్యదర్శిగా బోనగిరి వెంకటేష్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 02:**
ఎలుకతుర్తి మండలం కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీకాంత్ గోడిషాల వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో బోనగిరి వెంకటేష్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బోనగిరి వెంకటేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం చేయడం కోసం సాయ శక్తుల కృషి చేస్తూ నాపై ఉన్న సీనియర్ నాయకులను అనుసరిస్తూ వమ్ము చెయ్యకుండా నడుచుకుంటానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీకాంత్ తోపాటు వినయ్ గౌడ్ అంచనగిరి వెంకటేష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్‌గౌడ్



**ఐనవోలు,మే02,ప్రభాతవార్త**
ఆకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పంతిని గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ మండల నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్‌గౌడ్ మాట్లాడుతూ ఆరుకాలం కష్టించి పండించిన పంట చేతికందే దశలో ఆకాల వర్షం కారణంగా నేల పాలై రైతు కంటతడి పెడుతున్న పాలకులకు మాత్రం శరమాములే అయిందన్నారు.ఎకరానికి పది వేల పంట నష్టపరిహారం ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ కేవలం మాటలకే పరిమితం అయిందని ఎద్దేవా చేశారు. తడిసిన పంటకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. సందర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమ్మెట రాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు మదూరి మల్లేశం,యూత్ అధ్యక్షులు చిన్నరాజు,నాయకులు సంజీవ,బండి రమేష్, సట్ల రాజు, తాళ్లపల్లి రాజు, రవీందర్, కొమురయ్య, పాల్గొన్నారు.

# అదుపుతప్పిన పోలీసు వాహనం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రమాద స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ గౌస్ ఆలం జరిగిన ప్రమాదాన్ని పరిశీలించారు. ఏటూరునాగారం సెకండ్ ఎస్సై బీ.ఇంద్రయ్య, కానిస్టేబుల్ మెట్టు శ్రీనివాస్ విధి నిర్వహణలో బాగంగా పోలీసు వాహనం బొలెరోలో ఓ ప్రైవేటు డ్రైవర్ రమేష్‌తో కలిసి మంగపేట వెళ్తుండగా జీడివాగు సమీపంలో అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో సెకండ్ ఎస్సై బీ.ఇంద్రయ్య, తాడ్వాయి మండలానికి చెందిన డ్రైవర్ శెట్టిపల్లి రాజు అక్కడిక్కడే మృతిచెందారు. కానిస్టేబుల్ శ్రీనివాస్‌కు స్వల్పగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఏటూరునాగారం ఎస్సై రమేష్, తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీల్లో ఉన్న ఎస్పీ గౌస్ ఆలం సమాచారం తెలియగానే సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాదాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు.







# బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**దేవరుప్పుల, మే2 ప్రభాతవార్త :**
అకాల వర్షాలు రైతులను ఆగం చేశాయని, అనేకమంది రైతుల పంటలు నష్టపోయారని వారిని ఆదుకోవడానికి కేంద్రం కాదన్నా సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని, ఇప్పుడు ధాన్యం కూడా తడవడం రైతులకు ఆశనిపాతంగా మారిందని ఐతే నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, తడిసిన ధాన్యం రైతులకు రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు భరోసానిచ్చారు. మండలంలోని సీతారాంపురంగ్రామంలో అకాలవర్షంతో తడిసిన ధాన్యాన్ని మంత్రి దయాకర్‌రావు మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లోతట్టు ప్రాంతంలో పెట్టడం పట్ల సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో మంత్రితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ

## కౌలు రైతుల కుటుంబలను ఆదుకోవాలి

## రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్రావు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 02:**
మండలంలోని దావెరులో గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆవుల ఐలమ్మ మహిళా రైతు కుటుంబాన్ని తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి వర్గం పరామంర్శించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు పెట్టుబడి సహాయం అందించే రైతుబంధు పథకాన్ని రైతు బీమా పథకాలను అమల చేస్తున్నామని ఇది రైతాంగానికి ఎంతో మేలు చేకూరుస్తుందని ప్రచారం చేస్తున్నారు. వాస్తవాన్ని వరిశీలించినప్పుడు వథకాలు అయలు అయితే ఆత్మహత్యలు ఎందుకు ఆగడం లేదో ఈ ప్రభుత్వం గుర్తించాలి అన్నారు క్షేత్రస్థాయిలో పరిశీలించిన్నప్పుడు రైతులందరికీ రైతుబంధు అమలు చేయడం వల్ల సన్న చిన్న కారు రైతులకన్నా ధనిక రైతులే లాబాలు పొందుచున్నారు. రైతుబంధును పరిమితం చేస్తూ పంటకు పదివేల రూపాయలు చెల్లించాలని రైతు మరణిస్తే రైతు కుటుంబాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వము నిర్లక్ష్య వైఖరిగా ఉందని అన్నారు. ప్రభుత్వం కౌలు రైతులకు ఇన్సూరెన్స్ లాంటివి ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగ డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ నాయకులు రాకేష్ పెద్దరాజు మహేష్ రాజు ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా జడ్జి కోర్టు భవన సముదాయాల పరిశీలన

**కొత్తగూడెం లీగల్, మే 2 - ప్రభాతవార్త:**
జిల్లాకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మంగళవారం కోర్టు భవన సముదాయాల్లోని కోర్టు హాల్‌ను పరిశీలించారు. అదే విధంగా కోర్టుల స్టాఫ్ రూమ్‌లను, లైబ్రేరియన్ హాల్‌ను జడ్జిల భవనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ అనీత వాణికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, కాసాని రమేష్, యాసా యుగంధర్, సంతోష్‌లాల్ సాహు, ఏపీపీ పోసాని రాధాకృష్ణమూర్తి, పీవీడీ లక్ష్మీ, రామిశెట్టి రమేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై మొలకెత్తినా కొనుగోలు చేయని ధాన్యం

## వరధాన్యాన్ని ఆరబోస్తున్న బుడ్డోడు... ఉపాధి హామీ పనులతో కరువైన రైతు కూలీలు



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 02:**
వరి ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడంతో రోడ్లపైనే దాన్యం మొలకెత్తుతున్న వైనం ఇది. మండల పరిధిలోని రైతులు కల్లాల లేపోవడంతో వడ్లు ఆరబోత కోసం రోడ్లను ఆశ్రయిస్తున్నారు. ఈ ప్రాంత రైతులు కమర్షియల్ పంటలపై ప్రాధాన్నత మార్కెటింగ్ లేకపోవడలతో నిటి సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో వరి మొక్కజిన్న పంటలపై ఆధారపడి రైతులు అనేక ప్రయాసలకు ఓర్చుకొని అందుబాటులో ఉన్న కొనుగోలు కేంద్రాలపై ఆధారపడి పంట దిగుబడి పోందుతున్నారు. ఈ ప్రాంత రైతులు వైవిద్య పంటలపై మొగ్గు చూపుకుండా మూస పద్దతిలో వరి మొక్కజొన్న పంటలపై మాత్రమే ఆసక్తి చూపుతూ అకాల వర్షాలకు తీవ్ర వష్టానికి గురవుతున్నారు. ఈ ప్రాంత రైతులు ఎకరానికి 20 నుంచి 30 వేల పెట్టుబడి తో పంట దిగుబడి పోందుతున్న క్రమంలో వడగళ్ల వాన అకాల వర్షాలతో తీవ్ర నష్టాన్ని ఎదుర్కోటున్నారుజ గ్రామాల్లో ఉండే కూలీలందరూ ఉపాధి హామీలో నిమగ్నం అయిపోవడం వల్ల రైతులు త్వరగా పంట దిగుబడిని పొందెందుకు అధిక కూలి రేట్లు వెచ్చించిన రైతు కూలీలు రాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకొని పంటకు ధర కల్పించి రైతు నష్ట పోకుండా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




# రైతుబీమా తెలంగాణ రైతులకు భరోసా



**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 02:**
రైతుబీమా పథకంతో యావత్ తెలంగాణ రైతులకు భరోసాగా బతుకుతున్నారని వర్ధన్న పేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశానుసారం హసన్‌పర్తి పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రైతు కాందారి రాజయ్య ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుండానికి 5 లక్షల విలువైన రైతుబీమా చిక్కును హసన్ పర్తి రైతు బంధు సమితి మండల కో ఆర్డినెటర్ అంచూరి విజయ్ కుమార్ బాధిత రైతు కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అకుల ఇంద్రయ్య, ఉపసర్పంచ్ బుర్ర రంజిత్, చిర్ర విజయ్ కుమార్, గ్రామ శాఖ అద్యక్షులు బుర్ర రాజు, కంకటి ఎల్లన్న, గడ్డం కిషన్, సోషల్ మీడియా అధ్యక్షులు మడిపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు తుమ్మల, వార్డు మెంబర్ కంధారి రమేష్, చిట్యాల, రామ్ రాజ్ కుమార్, భరత్ హరీష్, రాజు రంజిత్ పాల్గొన్నారు.

# లేబర్ కార్డ్ దారులకు ఉచిత వైద్య పరీక్షలు

**మామునూర్ ప్రభాతవార్త మే 02:**
కార్మికశాఖలో లేబర్ కార్డ్ కలిగి ఉన్న కార్మికులకు సి.ఎస్.సి హెల్త్ కేర్ అధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ లోని 17వ డివిజన్ బోల్లికుంట గ్రామంలో సోల్తి భూమాత పిఎసిఎస్ వైస్ చైర్మనత్ వారి సహకారంతో సి హెల్త్ కేర్ వారు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని ఆరోగ్య పరిక్షలు చేయించుకున్నారు. కిడ్నీ, రక్త, మూత్ర, గుండె, కాలేయంకు సంబంధించిన పలు వైద్య పరీక్షల్లో లేబర్ కార్డ్ దారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దొంతి కృష్ణ రెడ్డి, డివిజన్ యూత్ అద్యక్షుడు సోల్తీ నరేందర్ గౌడ్, ప్రభాకర్, డాక్టర్లు దుర్గ ప్రసాద్, సాయి రామ్, జిల్లా కో ఆర్డి నేటర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ సమావేశం



**ప్రభాతవార్త,పోచమ్మమైదాన్:**
వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్,ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో నియోజక వర్గంలోని స్టేషన్‌రోడ్ సాయి కన్వెషన్ హాల్(అసోషియేషన్ భవన్)లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరయిన అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని కృజ్ఞతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి కష్ట నష్టాల్లో నేను చేదోడు వాదోడుగా ఉంటానని గతంలో వారి సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని తప్పక వారి సమస్యకు పరిష్కార మార్గం చూపుతామని అన్నారు. ఇపుడు ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్న ఫంక్షన్ హాల్‌కు 38 లక్షల నిదులు కెటాయించడం జరిగిందని ఫంక్షన్ హాల్ అభివృద్దికి మరిన్ని నిదులు కావాలని కోరారని తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. స్టేషన్ రోడ్ సుందరీకరణలో భాగంగా సైడ్ ఫుట్ పాత్,లైటింగ్స్ ఏర్పాటు అతి త్వరలో పూర్తి అయ్యే విదంగా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. డీలర్లకు ఎలాంటి సమస్యలు ఉన్నా తనను సంప్రదించాలని ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలతో పాటు ఫర్టిలైజర్స్, డీలర్ల సమస్యలు సైతం తీర్చే గొప్ప నాయకులు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఇప్పటికే ఈ అసోసియేషన భవనానికి 40 లక్షలు కెటాయించారని మరిన్ని నిధులు కెటాయిస్తానని తనకు మాట ఇచ్చారని తన గొప్ప మనసుతో మనకు ఇంత చేస్తున్న నాయకుడికి అండగా ఉండాలని సమావేశంలో నాగుర్ల కోరడం జరిగింది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన జడ్పీ చైర్మన్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 02:**
మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరు గ్రామంలలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను జడ్పీ చైర్మన్ సుధీర్ పరామర్శించారు. మంగళవారం ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ లోని సుంచు కొమురయ్య గీకురు. కొమురయ్య ఇటీవల హఠాత్ మరణం చెందగా మృతుల కుటుంబ సభ్యులను మరణానికి సంబంధించిన సమాచారాన్ని జడ్పి చైర్మన్ సుధీర్ తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వంగ రవి మండల ఉతవ కమిటీ చైర్మన్ మాడుగుల అశోక్ మాజీ వార్డు సభ్యులు జక్కుల రాజు టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గుడికందుల పూర్ణచందర్ మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కురుక్షేత్ర ఈవెంట్ విజయం విధ్యార్థులదే

## క్రీడలతో విధ్యార్థులకు మనోస్థైర్యం పెరుగుతుంది
## విధ్యార్థుల జీవితాల్లో పోటీతత్వం అలవాటు పడుతుంది
## కళాశాల చైర్మన్ దేవరకోండ సురేశ్





**వరంగల్ ప్రభాతార్త మే02:**
కళాశాల విధ్యార్థులు చదువుకునే రోజుల్లో పాల్గొనే క్రీడలతోనే జీవితాల్లో పోటీతత్వం అలవాటు పడుతుందని జవహార్‌లాల్ పెహ్రూ ఇన్సిట్యూట్ ఆఫ్ స్టడీస్ కళాశాల కళాశాల చైర్మన్ దేవరకోండ సురేశ్ అన్నారు. కళాశాల విధ్యార్థుల ఆద్వర్యంలో నిర్శహించిన ఈవెంట్ విజయవంతంగా ముగిసిన సంధర్బంగా ఆయన మాట్లాడతూ బంజారా హిల్స్ రోడ్ నంబర్ 12లోని కురుక్షేత్ర పేరుతో జెఎన్ఐఎఎస్ (స్పా) బ్యాచ్ విధ్యార్థులు ఆద్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఇంటర్ స్పోర్ట్స్ కార్యక్రమం విజయవంతం కావడం పూర్తిగా విధ్యార్థుల విజయం అన్నారు. ఈ రోజుల్లో ఆటస్థలాల కొరత ఉన్నప్పటికీ విధ్యార్థులు ఏదో ఒక చోట అవకాశం దొరికిన ప్రతీసారీ తమ సత్తాను చాటుకుంటున్నారని అన్నారు. విధ్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన శారీరకంగా మానసికంగా ఆత్మ స్థైర్యం పెరుగుతందని ప్రతి విధ్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని సూచించారు. ఈ క్రీడాపోటీల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా వివిధ కళాశాలల నుంచి సుమారు 1200 వందల మంది విధ్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వివిధ విబాగాల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం నిర్వహించడం జరిగిందని అన్నారు. గెలుపు ఓటములు అది క్రీడల్లో అయినా జివితంలో అయినా సహజమని ఆ అపుభవాలనుసారదిగా ఉపయోగించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కర్యాక్రమంలో ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ హర్షల్ షిండే, ప్రిన్సిపాల్ షాలిని కాకాని, కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలంలోని కంఠాత్మకూర్, నడికూడ, నర్సక్కపల్లి, పులిగిల్ల, వరికోల్ గ్రామాలలో మాదారం సొసైటి చైర్మన్ నల్లెల లింగమూర్తి ఆద్వర్యంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఎంపిపి మచ్చ అనసూర్య,జెడ్పిటిసీ కొడెపాక సుమలత హాజరయి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక సర్పంచ్‌లు మరియు జిల్లా రైతు బందు కోఆర్డినేటర్, బొల్లె బిక్షపతి,బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి నడికూడ మండల సమన్వయ కమిటి సభ్యులు, సొసైటి డైరెక్టర్‌లు, బీఆర్ఎస్ నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తరుగు లేకుండా చూడాలి...

**నడికూడ,ప్రభాతవార్త:**
మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో సొసైటీ ఆద్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రం మంగళవారం ప్రారంభించడం జరిగింది.కాగా గ్రామానికి చెందిన కొమ్మిడి వెంకట్‌రెడ్డి అనే రైతు మీడియా ముందు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన వెంటనే రైతులకు ఇబ్బందులు కలగకుండా దాన్యం త్వరగా కొనుగోలు చేయాలని ఆయన కోరారు.ఇప్పటి వరకు ఈ కేంద్రానికి మిల్లు కెటాయించలేదని తన కేంద్రానికి దాన్యాన్ని తీసుకువచ్చి 20 రోజులవుతుందని దాన్యం త్వరగా కొనుగోలు చేసి మిల్లుల వద్ద కూడా అధిక తరుగు లేకుండా చూడాలని ఆయన కోరారు.

# జనగామ వార్త

# తడిసిన ధాన్యంను పరిశీలించిన కలెక్టర్

**లింగాలఘణపురం, మే2 ప్రభాతవార్త :**

ఇటీవల కురిసిన అకాల వర్షం మూలంగా రైతాంగం ఆరుగాలం ఎంతో శ్రమించి పండించిన ధాన్యం ఐకేపీ సెంటర్ నవాబుపేట కళ్ళాల్లో తడిసిన మూలంగా ఆరబెట్టుకునేందుకు అవసరమైన బరకాలు, గోనె సంచులు సరఫరా చేయడంతోపాటు ధాన్యానికి రక్షణ కల్పించేందుకు పలుసూచనలు కూడా క్షేత్రస్థాయి సిబ్బంది చేస్తు రైతాంగానికి బాసటగా నిలుస్తుందని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పేర్కొన్నారు. మండలంలోని నవాబుపేట ఐకేపీ సెంటర్‌లో తడిసిన ధాన్యంను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ధాన్యం రాశులు కిందిభాగంలో పదిశాతం తడిసిందని, మిగిలిన 90శాతం భాగానే ఉందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రబీసీజన్‌లో అకాల వర్షం మూలంగా పంటలు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని మెరకప్రాంతమైన రోడ్డుసమీపంలోకి చేర్చి ఆరబెట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉప్పుద్రావణం పిచికారి చేసి మొలకలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించేందుకు అవసరమైన గోనెసంచులు హమ్యాలీ, రవాణా



సదుపాయాలు ఏర్పాటు సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలవడం జరుగుతుందన్నారు. మండలస్థాయి సిబ్బంది రైతు వరిపంట క్షేత్రాలలో పర్యటిస్తూ తడిసిన ధాన్యం రాసుల పరిస్థితిని గమనించి సహాయక చర్యలు ముమ్మరం చేశారని ఆయన తెలిపారు. ధాన్యం ఆరబెట్టుకోవడంపై పలు శాస్త్రయుక్తమైన సలహాలు, సూచనలు చేస్తారని ఆదిశగా రైతాంగం వాటిని ఆచరించి తమ పంటలనుపూర్తి స్థాయిలో కాపాడుకోవాలని సూచించారు. ఐకేపీ సెంటర్‌లోతట్టు ప్రాంతంలో ఉన్నందున వేరే ప్రాంతానికి తరలించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి తదితర అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మూర్తులకు విశేష అభిషేకములు



**జనగామ టౌన్, మే2 ప్రభాతవార్త :**

జనగామలోని వైశ్యభవన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించుకఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి, నగరేశ్వరి, శ్రీ సీతారామచంద్రస్వామి ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆరవ రోజున మంగళవారం 108మంది దంపతులతో ప్రత్యేక కలశములతో మూర్తులకు విశేష అభిషేకములు, అలంకారం, పూజా కార్యక్రమాలు శయనాధివాసము, ఫలపుష్ప ఆదివాసములు, హోమంలు ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ట్రస్టు అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, కార్యదర్శి బుద్ద రమేష్, కోశాధికారి రామిని రాజేశ్వర్, జైన రమేష్, బిజ్జాల నవీన్, తడకమళ్ల నరసింహారావు, పుల్లూరి శ్రీనివాస్, పజ్జూరి జయహరి, లక్ష్మీ నర్సయ్య, కోకల మల్లేశం, సరాబు వీరన్న, తొడుపునూరి ప్రసాద్, గందె వేణు, యాంసాని శ్రీనివాస్, కాచం సురేష్, మంచన హరీష్, వైశ్యరత్నాల సభ్యులు, జనగామలోని పురప్రముఖులు పాల్గొన్నారు.

## వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి



**రఘునాథపల్లి, మే2 ప్రభాతవార్త :**

విద్యుత్ వినియోగదారులు విద్యుతవినియోగించే విషయంలో ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని డీఈ ఆపరేషన్స్ జనగామ ఎం.లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే స్థానికవిద్యుత్ సిబ్బందికి తెలియచేసి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డీఈ సత్యనారాయణరెడ్డి, ఏడీఈ ఆపరేషన్స్ రఘునాథపల్లి మనోహర్‌రెడ్డి, ఏఈ రాహుల్, రవీందర్,లైన్‌మెన్ వెంకట్‌రెడ్డి వినియోగదారులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



**రఘునాథపల్లి, మే2 ప్రభాతవార్త :**

జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మండల సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద చేపట్టిన జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల ఐదవ రోజు దీక్షలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, సంఘనాయకులు కూర్చోగా వారికి మద్దతుగా మండలంలోని సర్పంచ్‌లు అంతా కలిసి వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు కొయ్యడ మల్లేశ్, హయత్ అలీ, గుడి రాంరెడ్డి, బక్క యాదగిరి, శివరాత్రి కొమురయ్య, నాయకులు దొరగల్ల యాదగిరి, పయ్యావుల కుమార్ పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల రుణం తీర్చలేనిది

### -ఎమ్మెల్యే డా.టి.రాజయ్య



**స్టేషన్‌ఘన్‌పూర్, మే2 ప్రభాతవార్త :**

కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ముందుగా ఎమ్మెల్యే పారిశుధ్య కార్మికునిగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందుగల డ్రైనేజీ కాలువలోని ఎత్తను తీశారు. అనంతరం మేడే సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల జీతాలు వేయి రూపాయలు అదనంగా పెంచిన సందర్భంగా డివిజన్‌కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ సురేష్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజయ్య హాజరై మాట్లాడుతూ మే డే కానుకగా రాష్ట్రంలోని పారిశుధ్య కార్మికులు, శానిటేషన్ కం మల్టీ పర్పస్ వర్కర్లకు నెలకు రూ.1వేయి చొప్పున వేతనాలు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జీహెచ్ఎంఈ సహా రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పోరేషన్‌లు, మున్సిపాలిటీలు, మెట్రోవాటర్ వర్క్సతోపాటు అన్ని గ్రామపంచాయతీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంపును తక్షణమే అమలు చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారన్నారు. తెలంగాణలోని పల్లెలు, పట్టనాలు గుణాత్మక అభివృద్ధి సాధించడంలో పారిశుధ్య కార్మికుల శ్రమ గొప్పదని, కరోనా మహమ్మారిని ప్రబలకుండా చూసిన ఘనత పారిశుధ్య కార్మికులకే దక్కుతుందని, వారి రుణం తీర్చలేనిదని పేర్కొన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో సుధీర్‌కుమార్, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, ఎంపీటీసీ సింగపురం దయాకర్, ఈవో సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, వార్డుసభ్యులు బొల్లు లక్ష్మి, గట్టు వాని, కొలిపాక వేణు, కుంభం నరేందర్, మధు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జేపీఎస్, ఓపీఎస్ నిరవధిక సమ్మె



**స్టేషన్‌ఘన్‌పూర్, మే2 ప్రభాతవార్త :**

తమ సమస్యలు తీర్చాలంటూ డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, జఫర్‌గడ్ మండలాలకు చెందిన జీపీఎస్‌లు, ఓపీఎస్‌లు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె మంగళవారం నాటికి ఐదవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు లకావత్ సంతోష్ మాట్లాడుతూ జూనియర్‌పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. ఓపీఎస్ వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ను గుర్తించాలని కోరారు. విధినిర్వహణలో మృతిచెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ఆర్థికసాయం అందిస్తూ వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. 317వల్ల నష్టపోయిన వారికి న్యాయం చేస్తూ పరస్పర స్పౌజ్ బదిలీలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కుందూరు శ్రీరంగారెడ్డి, జఫర్‌గడ్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, ఘన్‌పూర్ మండల ప్రధాన కార్యదర్శి జల్లెల శేఖర్, కన్వీనర్ సిదిరాల వేణుగోపాల్, సురేందర్, జేసుమణి, శారద,అనురాధ, మౌనిక, స్వప్న, శైలజ, హైమావతి, విమల పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**పాలకుర్తి, మే2 ప్రభాతవార్త :**

వడగండ్ల వర్షంతో తడిసిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యంను మంగళవారం మండలంలోని దర్దెపల్లి గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం బృందం సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారీగా కురిసిన వర్షాలకు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయ్యిందన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు తడవడం ద్వారా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధాన్యం మొత్తం నీటిపాలు కావడంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని, ప్రభుత్వం అధికారులు ముందుచూపు లేక కొనుగోలు కేంద్రాలలో పంటలుతడవకుండా తగుజాగ్రత్తలు తీసుకోకపోవడంతో ధాన్యం మొత్తం తడిసి మొలక వచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. తాలుపేరుతో కేజీలు తగ్గించకుండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సోమసత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, సోమయ్య, కొమురయ్య, ఎల్లయ్య, బిచ్చానాయక్, పద్మ, కొమురయ్య, పుషమ్మ, రవి, సరోజన, చందర్, దేవా పాల్గొన్నారు.

# రైతులను పట్టించుకోని కేసీఆర్

**-ఆత్మీయ సమ్మేళనాలతో దావతులు**
**- మనరాష్ట్ర సొమ్ము పరాయి రాష్ట్రాలకు పంపిణీ**
**-బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు**



స్టేషన్‌ఘన్‌పూర్, మే2 ప్రభాతవార్త : టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి కేసీఆర్ మన రాష్ట్రం సొమ్మంతా పరాయి రాష్ట్రాలకు పంపిణీ చేస్తున్నాడని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు విమర్శించారు. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం విశ్వనాథపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మొలకెత్తిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా స్థానిక తహసీల్దార్‌కు ఫోన్‌చేసి ధాన్యం వెంటనే రవాణా చేయాలని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో అకాలవ వర్షాలు వస్తాయని తెలిసినా కూడా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మార్చినెలలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల్సిన కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ దేశం మొత్తం విస్తరింపచేయాలనే ఉబలాటంతో రైతులను విస్మరించాడని ఎద్దేవా చేశారు. అకాల వర్షాలు కురిసి రైతుల ధాన్యం తడసి మొలకెత్తినా రైతులకు భరోసా కల్పించాల్సిన జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు ఆత్మీయ సమ్మేళనాలతో డ్యాన్స్‌లు, దావతులు చేసుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. సీఎం కేసీఆర్ మహారాష్ట్ర చుట్టు, మంత్రి కేటీఆర్ హైటెక్ చుట్టు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ చుట్టు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం సివిల్‌సప్లయ్ మంత్రి కళ్లు తెరిచి రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తరలించి రైతులను ఆదుకోవాలన్నారు. తడిసిన ధాన్యం ఎటువంటి శరతులు లేకుండా బాయిల్డ్‌రైస్ కొరకు ఎండిన ధాన్యంతో సమానంగా గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడినడ, కన్వీనర్ బీరప్ప, బూత్ అధ్యక్షుడు మాచర్ల ఎల్లాగౌడ్, బీజెవైఎం జిల్లా అధికారప్రతినిధి పూంద్రు నవీన్‌రెడ్డి, రైతులు భూక్యారాములు నాయక్, మారపల్లి రవి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు చేయూత



పాలకుర్తి, మే2 ప్రభాతవార్త : మండలంలోని శాతాపురం గ్రామానికిచెందిన బీరెల్లి అనూష అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ మంగళవారం పరామర్శించారు. దాతల సహకారంతో బియ్యం, నిత్యావసర వస్తువులు అందచేయడం జరిగిందని, దాతలు మరింత సహాయ సహకారాలు అందించాలని ట్రస్టు ద్వారా పేదలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరెల్లి నర్సయ్య, అబ్బోజు యాకస్వామి, బీరెల్లి రవివర్మ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరేణుకా ఎల్లమ్మ బోనాలు



చిల్పూర్, మే2 ప్రభాతవార్త : మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో భాగంగా శ్రీరేణుకా ఎల్లమ్మ కళ్యాణానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడునాలుగు రోజుల నుంచి శ్రీపతిపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయని, అందులో భాగంగా మంగళవారం ఎల్లమ్మతల్లికి బోనాలు సమర్పించే కార్యక్రమానికి తాను రావడం సంతోషంగా ఉందని, ఈసందర్భంగా నియోజకవర్గ ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసి చెల్లించుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కేసిరెడ్డి ప్రత్యూష మనోజ్‌రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి సరిత బాలరాజ్, రంగురమేష్, మార్కెట్ డైరెక్టర్ రంగు హరీష్, అంజి, రాందాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు మంగళహారతులతో గ్రామస్తుల స్వాగతం



రఘునాథపల్లి, మే2 ప్రభాతవార్త : మంగళవారం నుంచి ప్రారంభమైన గ్రామదేవతల పండుగ సందర్భంగా మొదటిరోజున దుర్గామాత, ఎల్లమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ విగ్రహాలను వాహనంలో తీసుకుని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సర్పంచ్ పోకల శివకుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో వీధివీధి తిరుగుతూ ఊరేగింపు నిర్వహించగా మహిళలు మంగళహారతులతో అమ్మవార్లకు స్వాగతంపలుకుతూ బిందెలతో పసుపునీళ్లు పోసిన మహిళలు గ్రామదేవతలను గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు యాద రాములు, కల్పగూరి ప్రభాకర్, మార్కల వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలు కుటుంబానికి ఆర్థికసాయం

పాలకుర్తి, మే2 ప్రభాతవార్త : మండలంలోని శాతాపురం గ్రామానికిచెందిన దివ్యాంగుడు భీరెల్లి నర్సయ్య భార్య అనూష అకాల మరణం చెందడం జరిగిందని, దివ్యాంగుడైన నర్సయ్య కుటుంబానికి దయన్న దివ్యాంగుల సేవాసమితి పాలకుర్తి నియోజకవర్గం కమిటీ తరుపున ఆర్థికసాయం అందించడమైంది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, జిల్లానాయకులు దిండిగాల వెంకన్న, మండల అధ్యక్షులు మద్దికుంట్ల స్వామి, ఉపాధ్యక్షుడు గుమ్మడి రాజు, మధు, శివరాత్రి వెంకటేష్, సంతు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జఫర్‌గడ్, టౌన్, మే2 ప్రభాతవార్త : కరాటే శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జఫర్‌గడ్ ఎస్ఐ మాధవ్‌గౌడ్ అన్నారు. మండలకేంద్రానికి సమీపంలో మా ఇల్లు ప్రజాధరణ అనాథ ఆశ్రమంలో డీవైఎస్‌వో జనగామ జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించబడే వేసవి ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాధవ్‌గౌడ్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్, క్రీడలతో మానసిక శారీరక బలం పెరగడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే పిల్లలంతా వేసవిలో ఆటలాడుతు ఆనందంగా గడపాలన్నారు. అంతేగాకుండా అందరు ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో మా ఇల్లు నిర్వాహకులు పుష్పరాణి, మాస్టర్ రుద్రమదేవి, సెల్ఫ్ డిఫెన్స్ అకాడమి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నెపు రాజేందర్, పోలీస్‌కానిస్టేబుల్ యాదయ్య, కృష్ణంరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులకు కష్టాలు



పాలకుర్తి, మే2 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులు కష్టాలు పడుతున్నారని కాంగ్రెస్‌పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని దర్దేపల్లి గ్రామంలో ఐకేపీ సెంటర్ వద్ద తడిసిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పీసీసీ మెంబర్ లక్ష్మీనారాయణ నాయక్, రాపాక సత్యనారాయణ, గిరిగాని కుమారస్వామి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యపురాసులు కేంద్రాల్లోకుప్పలు తెప్పలుగా పేరుకపోయాయని, కొనుగోలు కేంద్రంలో వడ్లుపోసిన రైతులకు టార్పాలిన్‌లు ఇవ్వలేదని, వారికి సరైన సౌకర్యాలు కల్పించలేదని అందుకోసమే వడ్లు వర్షపునీటిలోనాని మొలకెత్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చక్రాల రఘు, అనుముల మల్లారెడ్డి, కె.శ్రీనివాస్, ఆదినారాయణ, కృష్ణమూరినత, మాదాసు హరీష్, బైకానిఐలేష్; భాస్కర్‌నాయక్, నీరటి చంద్రయ్య, సంపత్, యాకయ్య, భార్గవ్, మహేందర్, నరేష్, యాకయ్య, సోమేశ్వరరావు, సురేష్, ప్రభాకర్, అనిల్, గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్**

**గండ్ర సత్యనారాయణ రావు**

*చిట్యాల, మే 2, ప్రభాతవార్త*



తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని టిపిసిసి కార్యవర్గ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో తడిచిన ధాన్యాన్ని పరిశీలించారు. అలాగే చల్లగరిగ గ్రామంలో అకాల వర్షంతో దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి అందే సమయంలో అకాల వర్షం కారణంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా రైతులు తాము ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిలువ చేసి నానాతంటాలు పడుతున్నారని చెప్పారు. ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. వర్షాల కారణంగా ఆరబోసిన ధాన్యం తడిచి ముద్దయిన ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించకపోవడంపై మండిపడ్డారు. పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ఆయన వెంట జిల్లా నాయకుడు, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధు వంశీ కృష్ణ, ఎంపిటీసీ దెబ్బటి అనిల్, జిల్లా, మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజ కొమురయ్య, చందర్, గంగాధరి రవి, గడ్డం కొమురయ్య, బుర్ర లక్ష్మణ్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

## వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

**-జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ**

*చిట్యాల, మే 2, ప్రభాతవార్త*



ప్రతి గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని జడ్పీ సీఈఓ, మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మీ తెలిపారు. ఈమేరకు మంగళవారం మండలంలోని చైన్‌పాక గ్రామాన్ని ఆమె సందర్శించారు. స్వచ్ఛ సర్వేక్షన్ పీర్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలను, సైడ్ కాలువల నిర్మాణాలను ఆమె తనిఖీ చేశారు. సందర్భంగా కార్యక్రమం అమలుపై పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, ఏపిఎం మంజుల, ఐకేపి సీసీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు తప్పవు

**-పలిమెల ఎస్ఐ అరుణ్**

*కాటారం, మే 2, ప్రభాతవార్త*



మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు తప్పవని పలిమెల ఎస్ఐ అరుణ్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామంలో కార్డన్‌సర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్థులతో సమావేశమై ఎస్ఐ అరుణ్ మాట్లాడారు. మావోయిస్టుల దుశ్చర్యల గుర్చి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడే మావోయిస్టులకు సహకరించడం లేదా ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, ఇందుకు గాను కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మావోయిస్టుల గురించి ఎటువంటి సమాచారం అయినా పోలీసులకు అందించాలని వారు సూచించారు. అనుమానితులకు, నూతన వ్యక్తులకు ఆశ్రయం కలిగించ వద్దని, నూతన వ్యక్తులు ఎవరైనా గ్రామంలోకి వస్తే వారి యొక్క సరైన ధృవీకరణ పత్రాలు ఆధార్‌కార్డు చూపించాలని కోరి వెంటనే సమాచారం అందించాలని, పోలీస్ వారికి సమాచారం అందించకుండా కొత్తవారికి ఎట్టి పరిస్థితుల్లో ఆశ్రయం కల్పించ కూడదని హెచ్చరించారు. ఎస్ఐ అరుణ్‌తో పాటు సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో కొండ చిలువ కలకలం

**-భయాందోళనకు గురైన స్థానికులు**

*మల్హర్‌రావు, మే 2, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్‌లో సోమవారం రాత్రి కొండ చిలువ దూరిన విషయం కలకలం రేపింది. మోడల్ స్కూల్ పక్కనే ఉన్న ఆలయంలో హనుమాన్ మాలదారులు పూజా కార్యక్రమం అనంతరం మోడల్ స్కూల్‌లో నిద్రిస్తున్నారు. అక్రమంలో అకాల వర్షాలతో అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న మోడల్ స్కూల్‌లో కొండ చిలువ దూరి హల్చల్ చేసింది. వెంటనే గమనించిన హనుమాన్ మాలదారులు వాచ్‌మెన్‌కు, సమీప నివాస ప్రజలకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పలువురు కొండ చిలువను చంపివేశారు. మోడల్ స్కూల్‌కు వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం జరుగలేదు. దట్టమైన అటవీ ప్రాంతానికి సమీపంలో మోడల్ స్కూల్ ఉండడం వల్ల అటవీ జంతువులు, విష సర్పాలు చొరబడే ప్రమాదం ఉన్నందున సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు చేస్తారా..లేదా...?

**-కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దవుతున్న ధాన్యం**

**-ఆందోళన చేపట్టిన రైతులు**

*మల్హర్‌రావు, మే 2, ప్రభాతవార్త*



రబీ సీజన్‌లో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తారా..లేదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మంగళవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో రైతులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, బండ శ్రీనివాస్, గై నరేష్, బొబ్బిలి మొగిలి, రాపెల్లి కుమార్ తదితర రైతులు మాట్లాడారు. వరికోతలు ప్రారంభించి మూడు వారాలు దాటుతున్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే కుప్పలు తెప్పలుగా పోశామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షాల వల్ల తడిసి ముద్దవుతున్నట్లుగా వపాఓయారు. ఇటీవల జిల్లాకేంద్రంలో పిఏసిఎస్, డిసిఎంఎస్ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించిన మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి నోచుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని సేకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రాజు నాయక్ మృతిపై విచారణ

*మల్హర్‌రావు, మే 2, ప్రభాతవార్త*



మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన భూక్య రాజు నాయక్ ఇటీవల ఫారెస్టు అధికారుల వేధింపుల కారణంగా మృతి చెందినట్లు జిల్లాకేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ఎదుట రాజునాయక్ మృతదేహంతో ఆందోళన నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా ఈసంఘటనపై గిరిజన సంఘాలు గత వారం రోజుల క్రితం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులకు వినతిని సమర్పించగా ఈమేరకు గిరిజన శాఖ డిటిడిఓ దొంతుబోయిన వెంకన్న, తహశీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ సరిత, కొయ్యూర్ అటవీశాఖ అధికారి కిరణ్, డిప్యూటీ రేంజర్ కొమురయ్యలతో కలిసి మంగళవారం రాజు నాయక్ భూమి హద్దులను మోకపై పరిశీలించి విచారించారు. ఈవిచారణలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అజ్మీర పూల్‌సింగ్, జిల్లా అధ్యక్షుడు అజ్మీర సమ్మయ్య నాయక్, నాయకులు రమేష్ నాయక్, మోహన్ నాయక్, కిషన్ నాయక్, మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఒక నిఘానేత్రం వంద మంది పోలీసులతో సమానం

**-చిట్యాల సిఐ వేణు చందర్**

*రేగొండ, మే 2, ప్రభాతవార్త*




గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసినటువంటి 9సీసీ కెమెరాలను చిట్యాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేణు చందర్ ప్రారంభించారు. దమ్మన్నపేట గ్రామంలో సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమానికి సిఐ వేణు చందర్ పాల్గొని మాట్లాడారు. సీసీ




కెమెరాల ద్వారా గ్రామంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను గుర్తించడం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఒక సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని, గతంలో జరిగినటువంటి దొంగతనాలను సీసీ కెమెరాల ద్వారా చేధించి పట్టుకున్న విషయాన్ని గ్రామస్థులకు వివరించారు. కావున గ్రామంలో ఎలాంటి అపరిచిత వ్యక్తులు సంచరించిన, దొంగతనాలకు పాల్పడిన తక్షణమే సీసీ కెమెరాల ద్వారా కనుగొని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామస్థుల సహకారంతో మరో 20సీసీ కెమెరాలను బిగిస్తామని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో రేగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఎంపిటీసీ ఐలి శ్రీధర్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి కష్టపడి చదవాలి

## ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్

మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) మే 2 ప్రభాతవార్త:

విద్యార్దులు ఇష్టంతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ప్రభుత్వవైద్యకళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని నలందా డిగ్రి,పారామెడికల్ కళాశాల విద్యార్దుల విడ్కోలు సమావేశంనకు ప్రిన్సిపల్ ముఖ్యఅతిదిగా విచ్చేసి ప్రసంగించారు.మనకు మనమే ప్రాముఖ్యతను ఇచ్చుకుని దేశభక్తితో సేవాభావంతో చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బాద్యతా యుతంగా ,గౌరవప్రదమైన జీవితాన్ని ప్రతివిద్యార్థిని ,విద్యార్దులు కొనసాగించాలని .తాము ఎంచుకున్న లక్ష్యం ఎంత కష్టమైనా ఇష్టంతో చదివి ఫలితాన్ని అశించాలని అన్నారు. కళాశాల చైర్మన్ నూకలశ్రీరంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్దులకు ఉజ్వలభవిష్యత్తు డిగ్రికళాశాల ఒకమంచి వేదికని దీనిని విద్యార్దులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ



మాట్లాడుతూ ఓటమి గెలుపుకు బాటగా మార్చుకోవాలని,ప్రతి విద్యార్థి తమతల్లి తండ్రుల అశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని కోరారు.విశిష్ట అతిది మానుకోటప్రసాద్ తన గాణంతో పాటలతో అందరిని అలరించారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్ అద్యక్షతన జరిగిన ఈవీడ్కోలు సమావేశంలో కళాశాల అద్యాపకులు ప్రసంగించారు.

## సాంస్కృతిక సారధి కళాకారుల నూతన కమిటి ఎన్నిక

మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) మే2 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపట్టే అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలను చైతన్యపరుస్తూ విదులను నిర్వర్తిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మంగళవారం జిల్లా కేంద్రంలో నూతన జిల్లా కమిటిని ఎన్నుకున్నారు. జిల్లాఅద్యక్షుడుగా కొల్లిశెట్టి సత్యనారాయణ (కంబాలపల్లి) ఉపాద్యక్షులుగా బొడ్డు కుమార్‌స్వామి,మెరుగు రవీందర్‌గౌడ్,సట్ల అంజలి,ప్రదాకార్యదర్శిగా బండ వెంకన్న,సహాయకార్యదర్శులుగా గడ్డం రాజమౌళి,గౌరారపు యుగేందర్, పోతురాజు అశ్విని,కోశాదికారిగా దేశెట్టిప్రవీణ్‌కుమార్ ,మహిళా ప్రతినిదులు చెడుపాక కవిత,వజ్జ రాజ్యలక్ష్మి,సింధుజ,గౌరవఅద్యక్షులుగా కొమిరె



వెంకన్న,గౌరవ సలహాదారులుగా గిద్దెరామనర్సయ్య,ఐలేష్‌కుమార్,జిన్నా పందు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## చెరువు భూములను రక్షించండి



డోర్నకల్, మే2, ప్రభాతవార్త

బంధం చెరువు భూములు ఆక్రమణకు గురవుతున్నాయని వాటిని రక్షించాలని సోసైటి అధ్యక్షుడు కూనారపు శంకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. బంధం చెరువు పరిధిలో 20ఎకరాలు ఆక్రమణకు గురైందన్నారు. నిల్వ ఉన్న నీరు కలుషితమై టన్ను చాపలు చనిపోయినట్లు తెలిపారు. చెరువుగా తూములేకపోవడం ప్రధానసమస్యగా మారిందన్నారు. కలుషిత నీటిని, వ్యర్థాలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే చెరువు సమీపంలో ఉన్న డంపింగ్ యార్డును తొలగించి మత్స్యకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఆయన వెంట గుంటి కొమురయ్య, రామభద్రం, ఎల్లయ్య, యుగేందర్, వాసు, శంకర్, రాంమూర్తి పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త

కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మంగళవారం ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత, పొదుపు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వారం రోజుల పాటు నిర్వహించే విద్యుత్ భద్రతా వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎస్ఈ ఏ.సురేందర్, డిఈ ఎన్.రామారావుల సూచనల మేరకు సిబ్బంది రైతులకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఈ వైవి ఆనంద్‌కుమార్,ఏఈ ఎన్.శ్రీనివాసులు కోరారు.విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన పుస్తకాలను కొత్తలింగాల ఉపసర్పంచ్ రాయల చిన్న వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా సిబ్బందికి అందజేశారు.తొలుత వాల్‌పోస్టర్లు ఏడీఈ ఆనంద్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కొత్తలింగాల సబ్ ఇంజనీర్ రేవతి, జెఏవో రాజసింహా, ఎస్ఎల్ఐ కరుణాకర్, లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్, ఇతర సిబ్బంది, కొత్తలింగాల పరిధిలో రైతులు, ప్రజాప్రతినిధులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## సీడీపీవో దయామణికి ప్రధానమంత్రి కార్యాలయం నుండి ప్రశంస, సర్టిఫికెట్ జారీ



కామేపల్లి, మే 2 ప్రభాతవార్త:

కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణికి ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయం నుండి ప్రశంస పత్రాన్ని జారీ చేశారు.అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే....భారతదేశ సైనికుల రక్షణ, సంక్షేమంకు సీడీపీవో దయామణి తన వేతనం నుండి ప్రతి నెల రూ.2వేలను వారికి అందజేయాలని భావించి ఏడాది పాటు పొదుపు చేసిన రూ.24వేల చెక్కును జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌కు గత మార్చి 18వ, తేదీన అందజేశారు ఆర్మీ వెల్ఫేర్‌కు స్వచ్చందంగా ముందుకు వచ్చి జీతం నుండి పొదుపు చేసిన డబ్బులను చెక్కు రూపంలో అందించి మానవత్వంతో పాటు దాతృత్వాన్ని చాటుకొని ఆదర్శంగా నిలిచిన దయామణిని పాలన అధికారి అభినందించారు.సీడీపీవో దయామణి కృషి, పట్టుదల, దాతృత్వంను అంగన్వాడీ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు,ఉద్యోగులు ప్రశంసించారు.దయామణిని స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు ముందుకు రావాలని కోరారు.రక్షణ వ్యవస్థకు, సైనికుల కుటుంబ సంక్షేమంకు వితరణ అందించటం తమకు ఎంతో ఆనందాన్నిచ్చిందని దయామణి ప్రభాతవార్తకు తెలిపారు.కాగా దయామణి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, అనాథలు, అభాగ్యులకు తమవంతు చేయూతను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.ఈ నేపథ్యంలోనే దయామణికి ప్రశంసపత్రాన్ని ప్రధానమంత్రి కార్యాలయం నుండి జారీ చేశారు.ఆ సర్టిఫికెట్ల ఆమె దాతృత్వాన్ని, సేవ నిరనతిని ప్రశంసించారు త ప్రధానమంత్రి కార్యాలయం నుండి సీడీపీవోకు ప్రశంసా పత్రం లభించడం పట్ల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, అంగన్వాడీ సూపర్‌వైజర్‌లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, తల్లులు, గర్భిణీలు, మహిళలు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.

## తుడుం దెబ్బ నుండి లక్ష్మయ్య బహిష్కరణ

గుండాల, మే 2 ప్రభాతవార్త :

ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు రమణాల లక్ష్మయ్యను బహిష్కరిస్తున్నామని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంల్ మాట్లాడుతూ తుడుందెబ్బను విచ్ఛిన్నం చేసే దిశగా రమణాల లక్ష్మయ్య పనిచేస్తున్నాడని ఆరోపించారు. తుడుందెబ్బ ఆదివాసీ ప్రజల అభ్యున్నతికి, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలకోసం అనునిత్యం పని చేస్తుందని వ్యక్తి గత ప్రయోజనాల కోసం పనిచేయదని్ స్పష్టం చేసారు. తను వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం, రాజకీయ లబ్ది కోసం తుడుందెబ్బ నిర్ణయాలకు విరుద్ధంగా పనిచేస్తున్నాడని రాష్ట్ర కమిటి సమావేశంలో పలుసార్లు మందలించినప్పటికీ తన ప్రవర్తలో ఎలాంటి మార్పులేకపోగా అక్రమ వసూళ్ళకి పాల్పడుతున్నాడన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రశాంతంగా జరిగిన ఒపెన్ పరీక్షలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే2, ప్రభాతవార్త

టాస్ ఇంటర్, పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూరు పట్టణంలో రెండు సెంటర్‌లు, మహబూబాబాద్‌లో ఐదు సెంటర్‌లలో పరిక్షలు జరిగాయన్నారు. పట్టణంలో ఫ్లయింగ్‌స్క్వాడ్ సెంటర్‌లను సందర్శించినట్లు తెలిపారు. కాగా టాస్ ఇంటర్మీడియెట్ ఎకనామిక్స్ తెలుగుమీడియం పరీక్ష కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు అయినట్లు ఆయన పెర్కొన్నారు. దీనిని తిరిగి ఈ నెల 13వ తేదీన అదే సెంటర్‌నందు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు తప్పక హాజరుకావాలని ప్రకటనలో తెలిపారు.

## విద్యుద్ఘాతంతో గొర్రెపొతుల మృతి

మరిపెడ, మే2, ప్రభాతవార్త



విద్యుత్‌ఘాతంతో 25గొర్రెపొతులు మృతిచెందిన సంఘటన మండలంలోని తానంచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుల వివరాల ప్రకారం.. ఈర్ల గంగాధర్ గొర్ల కాపరికి ఉన్న గొర్లను పాకలో ఉంచగా ప్రమాధవశాత్తు సోమవారం రాత్రి వీచిన గాలివానకు పక్కనే ఉన్న విద్యుత్‌వైర్లు తెగి గొర్లపై పడడంతో 25గొర్లు అక్కడికక్కడే మృతిచెందాయన్నారు. వీటి విలువ సుమారు రెండున్నర లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కురవి, మే2, ప్రభాతవార్త

పదొవ తరగతి అంతా కలసి చదువుకొని ఎక్కడెక్కడో ఉంటున్న వారందరు ఒక్కచోట చేరారు. మంగళవారం మండలంలోని నేరడ ప్రభుత్వ పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో పదొవ తరగతి చదివిన విద్యార్థులందరు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఒకరి బాగోగులు ఒకరు అడిగి తెలుసుకున్నారు. రోజంతా తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాద్యాయులు సత్యనారాయణ, ప్రస్తుత ప్రధానోపాద్యాయులు సాయిలు, పూర్వ విద్యార్థులు గుగులోతు రవినాయక్, యాకయ్య, జనార్ధన్, నరేష్, అశోక్, వీరన్న, దేవేందర్, అనిల్, లింగన్న, భాస్కర్, చిరంజీవి, విష్ణు, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గద్దెను కూల్చడం హేయమైన చర్య

డోర్నకల్, మే2, ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ గద్దెను కూల్చడం హేయమైన చర్య అని మండలపార్టీ అధ్య క్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం నాయకులతో కలసి ఆయన మాట్లాడు తూ.. గొల్లచర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సోసైటి నాయకుడు గద్దెను కూల్చాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పెరుచెప్పుకొని సర్పంచ్‌గా గెలిచి అధికారపార్టీలో చేరి గద్దెను కూల్చడం దారుణమన్నారు. గద్దెలు కూల్చగలరెమో గాని ప్రజల గుండెల్లో ఉన్న కాంగ్రెస్‌పార్టీని చెరుపలేరన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బస్వ నాగయ్య, పగిడిపాల వెంకటేశ్వర్లు, హరికృష్ణ, కరుణాకర్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న కేసిఆర్ సర్కార్

**-బిజెపి కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి**

*తొర్రూరు రూరల్, మే2, ప్రభాతవార్త*



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం వారిని నట్టేట ముంచుతుందని బిజెపి కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఐకెపి సెంటర్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందన్నారు. మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయకుండా ఉద్దేశ్యపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు కేంద్రప్రభుత్వం ఇస్తున్న 2060మద్దతుధర అందకుండా రాష్ట్రప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతులను మిల్లర్లు దోచుకుంటుంటే ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చోద్యం చుస్తున్నారని అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్‌లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం మొద్దునిద్ర వీడి మొత్తం ధాన్యాన్ని ఎలాంటి కొర్రిలు పెట్టకుండా కొనుగోలు చేయాలన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, పూసల శ్రీమాన్, పల్లె కుమార్, బొచ్చు సురేష్, వరుపాటి రాంమోహన్‌రెడ్డి, పైండ్ల రాజేష్, గందం రాజు, నూకల నవీన్, సంతోష్, శ్రీరాములు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రత వారోత్సవాలు

*నెల్లికుదురు, మే 2, ప్రభాతవార్త*



విద్యుత్ అధికారులు,సిబ్బంది విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉంటూ, కోతలు లేని నాణ్యమైన విద్యుత్ అందచేయడంతో ప్రజల నుండి ప్రభుత్వాన్ని మంచిపేరు వస్తుందని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డిలు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పంక్షన్ హాల్‌లో నార్తర్ను ఫవర్ డిస్ట్రిబ్యుషన్ కంపెని ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, తొర్రూరు డివిజన్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత వారోత్స వాల సందర్భంగా విద్యుత్ సిబ్బందికి అవగాహాణ కార్యక్రమం నిర్వహించి, ఎర్త కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ డిఈ మదుసూదన్ మాట్లాడుతూ....సిబ్బంది విద్యుత్‌కు సంబం దించిన పనులు చేసెటప్పుడు నిర్లక్ష్యం వహించకుండా,తన వెనుక తన కుటుంబం ఆదారపడి ఉందనే విషయాన్ని మర్చిపోవద్దని ఏలాంటి పరిస్థితుల్లో విద్యుత్ ఉన్నది,లేనిది చూసుకున్న తరువాతనే విద్యుత్ పనులు చేయాలని పలు విద్యుత్‌కు సంబందించిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డిఈ సునితదేవి,ఏడిఈ పాపిరెడ్డి, ఏఈలు,లైన్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

*నెల్లికుదురు, మే 2, ప్రభాతవార్త*



ఆకాల వర్షాలకు వరిధాన్యం తడిసినందున ప్రభుత్వం తడిసిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలని మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఆకాల వర్షాలకు రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన వరిధాన్యం రాశులు తడిసాయన్నారు. తడిసిన ధాన్యం పేరుతో ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా తడిసిన, రంగు మారిన వరిధాన్యంను సైతం ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా,మండల అధ్యక్షులు తోట వెంకన్న, పూర్ణచందర్,ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్,నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, రైతులు బత్తిని మల్లయ్య, ఆకుల వెంకన్న, పులి శ్రీనివాస్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*తొర్రూరు రూరల్, మే2, ప్రభాతవార్త*



కాంట్రాక్ట్ ప్రతిపాదికన పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయడం పట్ల వైద్యఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 20ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తూన్నామని దానిని నుండి విముక్తి కల్పించి కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాడన్నారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్, ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర శ్రీనివాస్, బెల్లంకొండ కృష్ణమూర్తి, మిట్టకోల సత్యనారాయణ, జాటోతు హేమనాయక్, వీరన్న, చలపతి, ఫార్మసిస్ట్ మహేష్, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో డోర్నకల్ కాంగ్రెస్‌దే

*దంతాలపల్లి, మే 2, ప్రభాతవార్త*

ప్రజలు వచ్చే ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు మాలోతు నెహ్రూనాయక్ అన్నారు. ఈ నెల 10 నుండి ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం టిపిసిసి పిలుపులో భాగంగా డోర్నకల్ నియోజకవర్గంలో యాత్ర చేపట్టనున్న నేపథ్యంలో మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ప్రస్తుత ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ కాంగ్రెస్ పార్టీ ద్వారా లబ్దిపొంది బిఆర్ఎస్‌లో చేరారని ఇలాంటి వ్యక్తికి ప్రజలు బుద్దిచెప్పాలని కోరారు. ఆయన వెంట నాయకులు రఘురాంరెడ్డి, లాలునాయక్, జగదీశ్వర్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయి

*తొర్రూరు రూరల్, మే 2, ప్రభాతవార్త*

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని మాటేడు సర్పంచ్ వల్లపు శోభయాకయ్య అన్నారు. మంగళవారం మండలంలోని మాటేడు ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు డివైఎస్‌వై ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహించే వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని మాటేడులో వేసవి ఉచిత శిక్షనను ఏర్పాటుచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు క్రీడలపట్ల పిల్లలను ప్రోత్స హించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాట్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ పినాకపాణి, వెంకటిరెడ్డి, క్యాంపు ఇంచార్జ్ పి. బిక్షపతి, ప్రశాంత్, సురేష్, కరుణాకర్, మహేష్, ఆచార్య, కోచ్‌లు వంశీకృష్ణ, శివకుమార్, సురేష్, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

*నెల్లికుదురు, మే 2, ప్రభాతవార్త*



రైతులు తమతమ పొలాల్లో కోసిన వరిధాన్యంతోపాటు కొనుగోలు కేంద్రాల్లో పోసిన వరిధాన్యం తడువకుండా మొదటగా రక్షణ చర్యలు చేపట్టుకోవాలని, వచ్చే 2,3 రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతవరణ శాఖ తెలుపుతున్నందున వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ రైతులకు సూచించారు.మంగళవారం మండలంలోని వివిద గ్రామాల్లో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,స్థానిక తహశీల్దార్ యోగేశ్వర్,ఎంపిడిఓ శేషాద్రీ, ఎంఏఓ రవీందర్‌రెడ్డితో కలిసి వరిధాన్యం రాశులను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ...కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పెట్టినట్లైయితే త్వరత్వరగా మిల్లులకు తరలించాలని, ఏఈఓలు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు.

# తొర్రూరు వార్త



## ఐకెపి విఓఏల సమస్యలను పరిష్కరించాలి

*నెల్లికుదురు, మే 2, ప్రభాతవార్త*



ఐకేపి విఓఏల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రేస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో మండల విఓఏలు చేస్తున్న నిరవదిక దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం తప్ప, ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. తక్షణమే విఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని యెడల మహిళలను సమీకరించి మహిళా కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు తోట వెంకన్న, టిపిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ల ప్రణయ్, ఓబిసి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, సలుగు పూర్ణచందర్, సిఐటియు మండల కార్యదర్శి సైదులు, బత్తిని మల్లయ్య, బిరగెల సమ్మయ్య, బిట్ల రామయ్యలతోపాటు వివిద గ్రామాల ఐకేపి విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి

*నర్సింహులపేట, మే 2, ప్రభాతవార్త*

వర్షానికి దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు గడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...రైతులు కష్టించి పండించిన పంటలన్నీ ఇటీవల కురిసిన వర్షానికి నీటిపాలు అయ్యాయని, ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ.20వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ పండుగ

*నర్సింహులపేట, మే 2,ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని వస్త్రాం తండా గ్రామపంచాయతీ శివారు అమర్‌సింగ్ తండాలో మంగళ వారం ఎల్లమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పండుగను పురష్కరించుకుని ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిరి నాయకి ఆధ్వర్యంలో భక్తులకు కావల్సిన వసతులను కల్పించారు. భక్తులు దూప దీప నైవేద్యాలతో కూడిన భోనాలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీతారాం నాయక్, ఉప సర్పంచ్ రమేష్, లక్ష్మతి, బిక్షపతి,తిరుపతి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విఒఏల నిరసన దీక్షలు

*దంతాలపల్లి, మే 2, ప్రభాతవార్త*



అనేక సంవత్స రాలుగా డ్వాక్రా మహిళా సంఘాలలో వివోఏ లుగా విదులు నిర్వ హిస్తూ ప్రభుత్వం నిర్వ హిస్తున్న ఐకెపి కొను గోలు కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది న్యాయమైన సమస్య లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గత కొద్దిరోజుల నుండి మండలకేంద్రంలో నిరసన దీక్ష చెపట్టారు. దానిలో భాగంగా మంగళవారం వివోఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల మండల గౌరవ అధ్యక్షుడు చిల్ల నిరంజన్, మంజుల, కవిత, రాజేశ్వరి, సరస్వతి, పద్మ తదితరులు ఉన్నారు.

## అంగడి వేలం రూ.1లక్ష 3వేలు

*ఇనుగుర్తి,మే 2, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే అంగడి వేలం పాటను మంగళవారం నిర్వహించారు.ఈ నేపద్యంలో 2023..24 సంవత్స రానికిగానే వేలం పాట నిర్వహించగా రూ.1లక్ష 3వేలకు మండల కేంద్రానికి చెందిన మల్లెపాక కిరణ్ స్వాధీనం చేసుకున్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీఓ

కేసముద్రం, మే 2, ప్రభాతవార్త

మండలంలోని దనసరి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు, పిఏసిఎస్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. ధాన్యం తడవకుండా చూసుకోవాలన్నారు. మరో రెండు రోజులు తుఫాన్ హెచ్చరికలు ఉన్న కారణంగా వరి పొలాలు కోయవద్దని రైతులను కోరారు. ధాన్యం పూర్తిగా ఆరిన తర్వాతనే నిర్ధేశిత తేమశాతానికి లోబడి ఉన్నప్పుడే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం అర్పనపల్లి గ్రామంలో అకాల వర్షానికి నష్టపోయిన పంట క్షేత్రాలను ఆర్డీఓ పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేసారు. ఆర్డీఓ వెంట తహసిల్దార్ సాంబశివుడు, ఎఓ వెంకన్న, రైతు బంధు కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్, సిఇఓ మల్లారెడ్డి, సర్పంచ్ లు వెంకన్న, స్వరూపసోమయ్య,



బిఆర్ఎస్ నాయకులు నజీర్ అహ్మద్, చిలువేరు సమ్మిగౌడ్, ఎఇఓలు పాల్గొన్నారు.

## భరోసాసభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

గూడూరు, మే 2, ప్రభాతవార్త

ఈనెల 7న హైదరాబాద్‌లో బిఎస్‌పి ఆధ్వర్యంలో నిర్వహించనున్న భరోసా సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను మంగళవారం గూడూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి జిల్లా కార్యదర్శి దార ప్రసాద్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అసమానతలు, అణచివేతలు, దొరల గడిల పాలన నుండి విముక్తి కోరుతూ హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని విద్యార్థి అమరుల ప్రాంగణంలో జరిగే బిఎస్‌పి తెలంగాణా భరోసా సభను విజయవంతం చేయడానికి పెద్దెత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో శ్రీను, దస్రు, బాలకట్టయ్య, వెంకటేష్, రజిని, చరణ్, సౌరబ్ పాల్గొన్నారు.

## రెడ్ బకెట్ బిర్యానీ హౌజ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని గాంధీ చౌరస్తా వద్ద రెడ్ బకెట్ బిర్యానీ హౌజ్ ను మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి, రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బిజెపి రాస్తారోకో

మల్యాల, ప్రభాత వార్త:

తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, అకాల వర్షాలు, వడగళ్ళ వానతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బిజెపి నాయకులు కరీంనగర్ - జగిత్యాల మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల రైతులు పండించిన పంటలు మట్టిపాలు కాగా కేంద్రాలలో ధాన్యం మొలకెత్తుతుందని, ప్రభుత్వంకు చీమ కుట్టినట్టైన లేదని మాజీ మంత్రి సుద్ధాల దేవయ్య, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతన్నని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శ్రవణ్, కార్యదర్శి మల్లేశం, మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్, బలవంతపూర్ ఎంపిటిసి సంఘనీ రవి, బిజెపి నాయకులు కొక్కెర మల్లేష్ యాదవ్, కొక్కెర శ్రీనివాస్, రాజశేఖర్, చక్రం, నీలం రవి, రాములు, సాయి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతం పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 21వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు మంగళవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు బాలామృతం పంపిణీ చేశారు. చిన్నారులు ఎత్తుకు తగ్గ బరువు లేనటువంటి పిల్లలకు బాలామృతంను పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అంగన్‌వాడీ టీచర్లు పౌష్టికాహారం అందించి వారు ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి సారంగం, దిడ్డి రాము, రావికంటి రాజ్ కుమార్, భోగం వెంకటేష్, సూపర్‌వైజర్ శిరీష, అంగన్‌వాడీ టీచర్ పొనగంటి కవిత తదితరులు పాల్గొన్నారు.

### - మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 15వ వార్డు కేశపురంలో మిరుపాల ప్రేమలత మృతి చెందగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మృతురాలి పార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకాల రమేష్, నాయకులు భోగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన కార్యదర్శులు



మల్యాల, ప్రభాత వార్త:

తమ డిమాండ్ల సాధ నకై జూనియర్ పంచా యతీ, అవుట్ సోర్స్ పంచాయతీ కార్య దర్శులు చేపట్టిన నిర సన దీక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐదవ రోజు మల్యాల బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అంతకు ముందు ఎంపిడివో కార్యాలయం నుండి తాము చేపట్టిన శాంతియుత నిరసన దీక్ష ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి అజయ్ రెడ్డి, అజేందర్ తో పాటు పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

## గూడూరు ఏకలవ్య పరీక్షాకేంద్రం మానుకోటలో

గూడూరు, మే 2, ప్రభాతవార్త

ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్ష (ఇఎంఆర్ఎస్ఎస్‌టి, 2023-24)ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు గూడూరు ఏకలవ్య గురుకులం ప్రిన్సిపాల్ ఎం.సోమోజీ తెలిపారు. అయితే గూడూరు ఏకలవ్య గురకులం ప్రస్తుతం మహబూబాబాద్‌లో నిర్వహిస్తున్నందున ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని కూడా అక్కడే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గూడూరు ఏకలవ్య గురుకుల పరీక్షా కేంద్రం మహబూబాబాద్ బైపాస్‌రోడ్డులోని యశోద గార్డెన్స్ కాంప్లెక్ స్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విశయాన్ని గమనించాలని కోరారు. సకాలంలో హాల్‌టికెట్లు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని 7వ తేదీ జరిగే ప్రవేశ పరీక్షలకు హాజరు కావాలని కోరారు. ఇంకా ఏమైనా వివరాలు కావాలంటే 9182202521 నంబరుకు సంప్రదించి తెలుసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నేడు విద్యుత్ అవగాహన సదస్సు

గూడూరు, మే 2, ప్రభాతవార్త

ఈనెల 3న గూడూరులో విద్యుత్ భద్రతా వారోత్సవాల నేపథ్యంలో విద్యుత్ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎఇ ప్రణీత్ తెలిపారు. పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఈ సదస్సు ఉంటుందని తెలిపారు. మహబూబాబాద్ విద్యుత్ డిఇ ఈ సదస్సులో పాల్గొని విద్యుత్ భద్రత, పొదుపు అంశాలపై అవగాహన కలిగిస్తారన్నారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు హాజరై అవగాహన పెంచుకోవాలని ఎఇ కోరారు.

## తాళ్లపాటి విద్యార్థులకు వేసవి తరగతులు

గూడూరు, మే 2, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపాటితండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల హెచ్‌ఎం సోమ రవి తెలిపారు. వేసవి తరగతులను మంగళవారం ఫౌండేషన్ చైర్మన్ కావ్య ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలోని గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో ప్లేవే పద్దతిలో ప్రతిరోజు సాయంకాలం నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులను సెలవుల్లో టివిలకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తరగతులను భోధిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ చకృనాయక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నట్లు తెలిపారు.

## గుడి నిర్మాణానికి సాయం

గూడూరు, మే 2, ప్రభాతవార్త

మండలంలోని పొనుగోడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మతల్లి ఆలయ నిర్మాణం కొరకు కాం గ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ రూ.50వేలు విరాళం ప్రకటించారు. ఈమేరకు మంగళవారం ఆయనను కలిసిన పొనుగోడు గ్రామస్తులు గుడి నిర్మాణం గురించి వివరించడంతో ఆయన స్పందించారు. మురళీనాయక్‌ను కలిసిన వారిలో బొల్లికొండ మధు, ముదురు భిక్షపతి, బెజ్జం రమేష్, దామెర స్టాలిన్, బొల్లికొండ సుధాకర్, బుర్ర సుధీర్, సామల చంద్రమౌళి, శ్రీను, యాకయ్య, రమేష్ ఉన్నారు.

## దళితబందు అక్రమార్కుల చిట్టా బయటపెట్టాలి

కేసముద్రం, మే 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి అమలు చేస్తున్న దళితబందు పథకం కింద లబ్దిదారుల ఎంపిక కొరకు వారి నుండి డబ్బులు దండుకున్న ఎమ్మెల్యేల చిట్టాను సిఎం బయట పెట్టాలని నేషనల్ హ్యూమన్ రైట్ స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్థన్ డిమాండ్ చేసారు. దళితబంధు పథకంలో వసూళ్లకు పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తన వద్ద ఉందని సిఎం కెసిఆర్ ఇటీవల సమీక్షా సమావేశంలో స్వయంగా ప్రకటించడం పలు అనుమానాలకు తావిస్తున్నదన్నారు. అవినీతి ఎమ్మెల్యేల చిట్టాను ప్రజా క్షేత్రంలో బహిరంగంగా ప్రకటించాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కొరకు ప్రవేశ పెడుతున్న ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు పరచే వ్యవస్థ లేని పరిస్థితి ఉండడం ఆందోళనకరమన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం రాష్ట్ర ప్రజలందరికి ఈ సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించాలని డిమాండ్ చేసారు.

## విద్యుత్ పొదుపుపై గోడపత్రిక కరపత్రాలు ఆవిష్కరించిన కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ పొదుపుపై గోడపత్రిక కరపత్రాలను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మంగళవారం ఆవిష్కరించారు. కలెక్టరేట్ చాంబర్‌లో విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వేణుమాధవ్, సంబంధిత సిబ్బందితో కలిసి విద్యుత్ భద్రత పొదుపులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోడపత్రిక, మినీ బుక్‌లెట్ కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం విద్యుత్ వినియోగం అధికం అయినందున దానిప్రాముఖ్యత అంశాలపై ఏర్పాటుచేసిన గోడప్రతికను విడుదలచేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా, విద్యుత్ ప్రమాదాల నివారణకు సంబంధించి అధికశాతం విద్యుత్ సిబ్బంది రైతులకు గృహ వినియోగదారులకు పశువులకు ప్రమాదాల బారినపడి మరణించడం జరుగుతుందని, అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలపై వారికి అవగాహన కల్పిస్తే ప్రమాదాల నివారణ చేయవచ్చని అన్నారు. విద్యుత్ సంబంధించిన మరమ్మతులు చేసే సమయంలో లైన్‌మెన్ లైన్ క్లియర్ ఫామ్‌లో నమోదు చేసి సరైన పద్ధతిలో ఎర్త్ క్లియర్ చేసి సబ్‌స్టేషన్‌లో సంబంధించిన సిబ్బందికి తెలియపరిచి విధులు నిర్వహించాలని విధులు ముగించిన తరువాత లైన్‌క్లియర్ సర్టిఫికెట్‌ను క్లియర్ చేయాలన్నారు. రైతులు తమ పంటలను అడవి జంతువుల నుంచి రక్షించుకోవడానికి కరెంట్ ఫినిషింగ్ వైర్లు భిగించడం ద్వారా అవి మరణించడమే కాకుండా కొన్ని కొన్ని సందర్భాలలో అటుగా వెళ్లిన ఇతరులు కూడా కరెంట్‌షాక్‌కు గురై చనిపోవడం జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ ఫినిషింగ్ వైర్లు వేయరాదని తెలిపారు. జె వైర్లు మోటారు వైర్ల వైపు పశువులను వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరెంటు ద్వారా చాపల వేట చేయడం వల్ల చాపలు చనిపోవడం మనుషులు చనిపోవడం జరుగుతుందని అన్నారు. గృహ వినియోగదారులు గృహాలకు వినియోగించే విద్యుత్‌లో నాణ్యమైన వైర్లను వినియోగించాలన్నారు. ఇండ్లల్లో జరిగే విద్యుత్ పనులలో ప్రతీ వస్తువులో టెస్టర్ ద్వారా విదునయత్ ఉందో లేదో తెలుసుకుని పనులు ప్రారంభించాలని తెలిపారు. ముఖ్యంగా రైతులు, విద్యుత్ గృహ వినియోగదారులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన సూచనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చునన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ఇతర అవసరాలకు విద్యుత్‌కు సంబంధించి టోల్‌ఫ్రీ నంబర్ 1800 4250028, 1912లలో సంప్రదిస్తే సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగం పొదుపు, భద్రత వారోత్సవాలపై తెలంగాణ సాంస్కృతిక సారథులు సామాజిక మాధ్యమాలు కరపత్రాలు, గోడపత్రికలు, మినీబుక్ లెట్స్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, సూపరింటెండెంట్ ఇంజనీర్ వేణుమాధవ్, ఏడీఈలు, అసిస్టెంట్ ఇంజనీర్స్ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి



కొడకండ్ల, మే2 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని ఐకేపీలో రెండవ విడత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా కుట్టు శిక్షణ జరుగుతున్న తీరును మంత్రి దయాకర్‌రావు పరిశీలించారు. శిక్షణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. కుట్టు శిక్షణకు హాజరవుతున్న పట్టికను పరిశీలించారు. శిక్షణార్థులు అంతా వస్తున్నారా అని ప్రశ్నించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో కొద్దిసేపు మంత్రి మాట్లాడారు. మొదటి విడత శిక్షణ దిగ్విజయంగా పూర్తయినందున రెండో విడత శిక్షణను కూడా అదేవిధంగా పూర్తిచేయాలని, శిక్షణ పొందుతున్న వారంతా క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ క్రమబద్ధీకరణ
## మే 31 వరకు దరఖాస్తులు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**



ములుగు, మే 2, ప్రభాతవార్త : జీవో నెం. 58, 59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు మే 31 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆదివారం తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు 2014 జూన్ కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తారీఖు ఉత్తర్వుల సంఖ్య 29 న జారీ చేసి, నూతనంగా భూ క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించి మరో నెల రోజుల గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. మీ సేవా ద్వారా మే 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## పాఠశాలల అభివృద్ధిలో ప్రగతి కనిపించాలి

**జిల్లా కలెక్టర్ కె.శశాంక**

మహబూబాబాద్, మే2, ప్రభాతవార్త



మన ఊరు.. మనబడి పాఠశాలల అభివృద్ధి పనులలో దశలవారిగా ప్రగతి కనిపించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో దోర్నకల్‌లోని 6మండలాలు, పాలకుర్తిలో 2మండలాల్లో నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మే మాసాంతానికి పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణ పనులన్నింటిని త్వరితగతిన పూర్తిచేసి విద్యాసంవత్సరంకు తప్పనిసరిగా అందించాలన్నారు. 75శాతం పూర్తి అయిన పాఠశాలలకు పెయింటింగ్ పనులు మొదలు పెట్టాలన్నారు. మండలస్థాయిలో ఎంపిడివోలు, ఎంపిఓలు, ఏ.ఈలు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. ఉపాధిహామి పనులు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు తనదృష్టికి తీసుకురావాలని జాప్యం చేయడం తగదన్నారు. డ్యాయల్‌డెస్క్‌ల ఏర్పాట్లను అడిగి తెలుసుకొని గ్రీన్‌బోర్డులను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్షలో డి.ఈ.ఓ రామారావు, పంచాయతీరాజ్ ఈఈ సురేష్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో

### రోడ్డు వెడల్పు చేసి నెలలు గడుస్తున్నా పూర్తికాని వైనం
### ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



మహబూబాబాద్, మే2, ప్రభాతవార్త జిల్లా నడిబొడ్డున ఉన్న నెహ్రూసెంటర్ నుండి పత్తిపాక వరకు వెళ్లే రోడ్డు వెడల్పు చేసి నెలలు గడుస్తున్నా ఇంతవరకు పూర్తిచేయకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రయాణికులు, వ్యాపారస్తులు ఈ రోడ్డుకు మోక్షం కలుగదా అని చర్చించుకుంటున్నారు. గత కొన్నిరోజుల క్రితం ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రోడ్డువెడల్పులో భాగంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇళ్లను కూల్చివేస్తూ వస్తున్నారు. కాని కొంతమంది వ్యాపారస్తులు అధికారుల అండదండాలతో తమ ఇళ్లను కూల్చకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేగాకుండా అధికారులకు, ఇంటి యజమానులకు లావాదేవిలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇటీవల కాలంలో రోడ్డుకు ఇరువైపుల ఇద్దరు ముగ్గురు వ్యక్తులు 66ఫీట్లు ఎవరి ఇళ్లను వారే సెట్‌బ్యాక్ చేసుకొని ఇళ్లు నిర్మించుకుంటున్నారు. అయితే కొంతమంది మాత్రం స్థానిక నాయకుల అండతో తమ ఇంటిని ఏమాత్రం ముట్టుకోనియ్యకుండా అడ్డుపడుతున్నారు. వీటన్నింటికి కారణం స్థానిక నాయకులేనని వాపోతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో రోడ్డు మొత్తం గుంతలుగా ఏర్పడి ప్రయాణికుల వాహనాలు అదుపుతప్పి కిందపడ్డ సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇది ఇలా ఉండగా మంగళికాలనీ, పత్తిపాక కాలనీల్లో సైడ్‌డ్రైనేజీ పనులు పూర్తికాకపోవడంతో వృద్ధులు, పిల్లలు బయటకు రావాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో బయటకు వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థంకావడంలేదని అంటున్నారు. ఒక్కరిద్దరి వ్యాపారస్తులు తమ ఇంటిని సెట్‌బ్యాక్ చేయకపోవడం వలన ఇంతమంది ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని, వారిని ప్రభుత్వం ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాలంలో ఇంటినిర్మాణం కోసం మున్సిపల్ అధికారులు 66ఫీట్లతోని ఇంటి నిర్మాణం చేపట్టాలని తీర్మాణం చేసినట్లు వారు తెలుపుతున్నారు. కాని ప్రస్తుతం ఉన్న ఇండ్లు 50ఫీట్లతోనే ఉన్నాయని వీరు ఎందుకు 66ఫీట్‌లకు సెట్‌బ్యాక్ కావట్లేదని ప్రజలు అసహనానికి గురవుతున్నారు. చిన్నచిన్న వ్యాపారస్తులను మాత్రం వెంటనే సెట్‌బ్యాక్ చేయించారు కాని బడా వ్యాపారస్థులను ఎందుకు చేయించలేకపోతున్నారని వారి వెనుక ఎవరు ఉన్నారని అంటున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవతీసుకొని సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## కస్తూర్బా పాఠశాలను
## పరిశీలించిన రాష్ట్రటీం అధికారులు

వేలేరు ప్రభాతవార్త మే 02: వేలేరు మండలంలోని గొల్లకిష్టం గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జనరల్ ఈక్విటీ కోఆర్డినేటర్ రాష్ట్రటీం సభ్యులు మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా పాఠశాల భవన నిర్మాణంలో భాగంగా మిగిలిపోయిన సివిల్ వర్క్స్ పనులను పరిశీలించారు. ఈ మేరకు పూర్తి అయిన పనులను పెండింగులో ఉన్న పనులను గుర్తించినట్లు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఈక్విటీ కోఆర్డినేటర్ శిరీష, రాధ, ఈఈ మదుసూదన్, డిఈ రవీందర్, ఏఈ కృష్ణ కుమార్ పాల్గొన్నారు.



## పని చేయని పంటనష్ట పరిహార చెక్కులు

నడికూడ,ప్రభాతవార్త: గత సంవత్సరం వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా అందిన నష్టపరిహార చెక్కులు పని చేయడం లేదని నడికూడ మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు.రైతులకు ఇచ్చిన చెక్కులపై వారి అకౌంట్ నంబర్లు తప్పుగా ఉండడం వలన డబ్బులు వారి బ్యాంక్ ఖాతోలో జమ కావడం లేదని వారు తెలుపుతున్నారు.

దాదాపు గ్రామంలో 100 మందికి పైగా ఇలాంటి సమస్య ఉందని వారు తెలిపారు.నాయకులు,వ్యవసాయ అధికారులు వెంటనే చెక్కులు పాస్ అయ్యేలా చూడాలని వారు కోరుతున్నారు.